# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 26, జనవరి 2024 16 పేజీలు


## గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

### పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్



2 లో..

ఖమ్మం,జనవరి 25, ప్రభాతవార్త :
గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.



## జిల్లాలో జోరుగా అక్రమ

# క్రషర్ దందా

2 లో..

### అనుమతులు నిల్.. కలెక్షన్ ఫుల్

- యథేచ్ఛగా మెటల్ అక్రమ రవాణా
- ప్రభుత్వ ఖజానాకు భారీ గండి
- మాఫియాతో మైనింగ్ శాఖ మిలాఖత్
- పెసా చట్టానికి తిలోధకాలు
- పర్యావరణానికి పెను ముప్పు
- అక్రమార్కులకు ఆసరాగా మారిన సెక్షన్ 35 ఎ
- నామమాత్రపు కేసులు..
- పట్టించుకోని క్రషర్ మాఫియా
- మామూళ్ళ మత్తులో సంబంధిత శాఖల అధికారులు
- నియంత్రణ లేని రేట్లు ..
- వినియోగదారుడి జేబుకు చిల్లు
- మెటల్ సరఫరాకు వేబిల్లు మరిచిన టీఎస్ఎండీసీ

**భద్రాద్రికొత్తగూడెం ప్రభాతవార్త ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా క్రషర్ మాఫియా జీరో వ్యాపారంతో ప్రభుత్వ ఖజానాకు వందల కోట్ల రూపాయలు నష్టం చేస్తుందని బహిరంగంగానే తెలుస్తుంది. జిల్లాలో భారీ స్థాయిలో సుమారు 10 క్రషర్ మిల్లులు నిత్యం పదుల సంఖ్యలో లారీలు, ట్రాక్టర్‌ల ద్వారా మెటల్, మొరం వంటివి విక్రయిస్తున్నాయి. ఇటువంటి క్రషర్ మిల్లుల ఏర్పాటుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి అనుమతులు లేవని, బహిరంగంగానే మైనింగ్ శాఖ, టీఎస్ఎండీసీ అధికారుల కన్నుసన్నల్లోనే నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పాల్వంచ మండలం తోగ్గూడెంలో ఆరు క్రష్టర్ పాయింట్లు, బూర్గంపహాడ్, అశ్వాపురం, దుమ్ముగూడెం, జూలూరుపాడు వంటి మండలాల్లో క్రషర్ మిల్లులు అక్రమ మెటల్ విక్రయాలను నిర్వహిస్తుంది. ప్రకృతిలో సహజ సిద్ధంగా ఏర్పడి పర్యావరణ సమతుల్యం కాపాడడంలో ఎంతో కీలకమైన కొండలను పిండి చేస్తూ పర్యా వరణానికి హానీ చేకూరుస్తూ సమీప గిరిజన గ్రామాల ప్రజలకు బ్లాస్టింగ్ శబ్ధాలతోను, మెటల్ క్వారీ నుం డి వచ్చే దుమ్ము, ధూళితోను ఆరోగ్య సమస్యలు సృష్టిస్తున్నారు. ఇంతటి పర్యావరణానికి పెనువప్పుగా మారిన అక్రమ క్రషర్ క్వారీలపై చర్యలు తీసుకోకపోవడం వెనుక రాజకీయ జోక్యం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



## అధికారులు, ప్రజా ప్రతినిధులు

# ఒక టీమ్‌గా పనిచేయాలి

- అప్పుడే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతాయి
- దిశా కమిటీ చైర్మన్ ఎంపీ మాలోత్ కవిత, కో చైర్మన్ నామా నాగేశ్వరరావు
- హాజరైన కలెక్టర్, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు

కొత్తగూడెం, జనవరి 25 – ప్రభాతవార్త:
ప్రజా ప్రతినిధులు, అధికారులు ఒక టీమ్‌గా పనిచేసి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందజేయాల్సి న బాధ్యత అందరిపై ఉందని మహబూబాబాద్ ఎంపీ, దిశా కమిటీ చైర్మన్ మాలోత్ కవిత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, దిశ కమిటీ కో చైర్మన్ నామా నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఐడీవోసీ సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రియాంక అల అధ్యక్షతన జరిగిన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై దిశ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఎంపీలు మాట్లాడుతూ... ఇల్లెందులో రైల్వే స్టేషన్ ఏర్పాటుపై 26.11.2022న నిర్వహించిన దిశ కమిటీ సమావేశంలో

2వ పేజీలో...



2వ పేజీలో...

## బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు అరెస్ట్

ఖమ్మం, ప్రభాతవార్త
53 వ డివిజన్ బిఆర్ఎస్ కార్పోరేటర్ శ్రీవిద్య భర్త, బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజును ఖమ్మం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తప్పుడు పత్రాలు సృష్టించి అడ్డదారిలో ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్న అంశంలో జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి, తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాటిని ఇటీవల

## వైద్యుల నిర్లక్ష్యానికి... రెండు ప్రాణాలు బలి

- రామవరంలోని ఎంసీహెచ్‌లో తల్లీబిడ్డ మృతి
- డ్యూటీ డాక్టర్, సిబ్బందిపై కేసు నమోదు



2వ పేజీలో...

కొత్తగూడెం, జనవరి 25 – ప్రభాతవార్త:
అసలు అక్కడేం జరుగుతోంది.. ప్రతీ ఆరునెలలకు ఒకసారి గర్భిణీ.. లేదా నవజాత శిశువులు... చంటిపిల్లలు మరణించడం పరిపాటిగా మారింది... కాన్పుకోసం వచ్చే వారు నవ్వుకుంటూ




# జిల్లాలో జోరుగా అక్రమ క్రషర్ దందా

(మొదటి పేజీ తరువాయి..)

### అనుమతులు నిల్ .. కలెక్షన్ ఫుల్ ..

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో మెటల్ విక్రయాలు నిర్వహిస్తున్న క్రషర్ మిల్లుల యజమానులు ఎటువంటి అనుమతులు లేకుండా వినియోగదారుల నుండి నిలువుదోపిడి చేస్తూ కోట్లాకు పడగలెత్తుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ వ్యాపారానికి అడ్డు వచ్చిన ప్రతి అధికారిని, ప్రజాప్రతినిధులను, పలు సంఘాల నాయకులను నోట్లతో మ్యానేజ్ చేస్తూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులను ఎగనామం పెడుతూ జీరో వ్యాపారం నిర్వహిస్తున్నారు. కోట్ల రూపాయలలో జరిగే అక్రమ వ్యాపారానికి అధికారుల నుండి మద్దతు లభించడం వెనుక ఆంతర్యం ఏమిటని, ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. అంతేకాకుండా అనేక క్రషర్ మిల్లులకు క్వారీలు కూడా లేకుండా బయట ప్రదేశాల నుండి మెటల్‌ను తరలిస్తూ క్రస్సింగ్‌లను నిర్వహిస్తున్నారని సమాచారం. క్రషర్ మిల్లుకు అనుమతులు ఇచ్చే సమయంలో మైనింగ్ అధికారులు పర్యావరణ అనుమతులను, క్వారీ స్థితిగతులను, సమీప ప్రజల అభిప్రాయాలను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే అనుమతులు కల్పించాలి. కానీ జిల్లాలో ఉన్న ఏ ఒక్క క్వారీకి ప్రస్తుతం మైనింగ్ శాఖ నుండి అనుమతులు మంజూరు చేసినట్లు లేవని పూర్తి స్థాయిలో మైనింగ్ శాఖ అధికారుల అండదండలతో అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### -అక్రమార్కులకు ఆసరాగా మారిన సెక్షన్ 35ఎ

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని క్రషర్ మిల్లర్లు తెలంగాణ మైనర్ మినరల్ కన్స్‌షన్ రూల్స్‌లోని సెక్షన్ 35ఎ ఆసరాగా మారింది అనడం అతిశయోక్తి కాదు. మైనింగ్ శాఖలోని ఉన్నతాధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ సెక్షన్‌కు వక్రభాష్యం చెప్తుంది. ఈ సెక్షన్ నిబంధనలను అడ్డం పెట్టుకుని క్వారీల నందు అక్రమాలకు పాల్పడిన అక్రమార్కులపై ఐదు రెట్లు అపరాద రుసుము విధించాల్సి ఉండగా దానిని ఒక రెట్టుకు కుదిస్తూ అధికారులు నిర్ణయం తీసుకునే వెలుసుబాటు కల్పిస్తుంది. రాష్ట్రంలో అనేక చోట్ల ఈ చట్టంలోని లొసుగులను ఆసరాగా తీసుకుని నామమాత్రపు పెనాల్టీలతో అక్రమార్కులు యద్దేశ్చగా అక్రమ వ్యాపారాలను నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ సెక్షన్ ప్రకారం లీజుల విషయంలో నేరుగా ప్రభుత్వానికి అప్పీలు చేసుకునే వెసులుబాటు మాత్రమే ఉన్నది. కానీ ఈ చట్టానికి వక్రభాష్యం చెపుతూ అపరాద రుసుమును తగ్గించే అధికారం అధికారులకు లేదని కోర్టులు తెలియజేస్తున్నాయి. ఈ చట్టంలోని లొసుగులను అడ్డంగా పెట్టుకుని పాల్వంచ మండలంలోని తోగ్గూడెం, సుజాతనగర్ వంటి చోట్ల క్వారీ యజమానులు అపరాద రుసుమును చెల్లించకుండా కోర్టులకు అప్పీలు పేరుతో అధికారుల అండదండలతో కోట్లకు పైగా అక్రమ వ్యాపారం యద్దేశ్చగా నిర్వహిస్తున్నారు.

### -నియంత్రణ లేని రేట్లు .. వినియోగదారుడి జేబుకు చిల్లు

జిల్లాలోని క్రషర్ మాఫియా సిండికేట్‌గా ఏర్పడి వారి చెప్పిందే వేదం .. వారు చేసిందే శాసనం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు. అక్రమంగా నిర్వహిస్తున్న మెటల్ క్వారీల యజమానులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు, వివిధ సంఘాలకు మామూళ్ళు ఇస్తున్నామని, ఖర్చు పెరిగాయని, ఇష్టారాజ్యంగా మెటల్ రేట్లను పెంచుతూ బహిరంగంగా అన్ని క్వారీల వద్ద రేట్ల పట్టికను ప్రదర్శిస్తున్నారు. మెటల్ రేట్లను నియంత్రించే ఒక శాఖ ఉందని కానీ, వీరిపై పర్యవేక్షించే అధికారులు ఉన్నారని కానీ మరిచిపోయి మామూళ్ళు ఇస్తున్న మా వైపు ఎవరూ చూడరు .. మేము ఏమీ చేసినా చెల్లుబాటు అవుతుందనే ధీమాతో నెల నెలకు రేట్లు పెంచుతూ వినియోగదారుడి జేబుకు చిల్లు పెడుతున్నారు. దీనిపై ఎవరైనా వినియోగదారుడు కానీ, కాంట్రాక్టర్‌లు నిర్వహించే వ్యక్తులు కానీ ప్రశ్నిస్తే మా రేటు ఇది .. మీకిష్టమైతే కొనండి .. లేకపోతే మానేయండి .. ఈ జిల్లాలో మీకు ఎక్కడా మెటల్ అనేది విక్రయించమని అని ఎదురుదాడి చేసే సంఘటనలు అనేకం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఇంతటి అవినీతి బాగోతంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకొని వినియోగదారులకు సరసమైన రేటులో మెటల్ అందేటట్లు చూడాలని వినియోగదారులు కోరుతున్నారు.

### -మెటల్ సరఫరాకు వేబిల్లు మరిచిన టీఎస్ఎండీసీ

ప్రతి రోజు భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా వందలాది లారీలు, ట్రాక్టర్‌లు యద్దేశ్చగా మెటల్‌తో రోడ్లపై తిరుగుతున్నా ఆ వాహనాల వైపు ఇటు రవాణా శాఖ కానీ, అటు మైనింగ్ శాఖ కానీ కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా నిర్మాణ రంగం వేగం పెరిగింది. ప్రతి గ్రామం నుండి పట్టణం వరకు వేలాది సంఖ్యలో భవన నిర్మాణాలు, రోడ్ల విస్తరణలు, అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇటువంటి ప్రతి దానికి ప్రధాన ముడిసరుకుపైన మెటల్‌పై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. క్వారీ యజమానులు మెటల్ అమ్మకాలలో టీఎస్ఎండీసీ నుండి అనుమతులతో పాటు వేబిల్లు పొంది ఉండాలి. ఇట్టి వేబిల్లు పొందడానికి ప్రతి టన్నుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నగదు చెల్లించాల్సి ఉంది. కానీ ఏ ఒక్క క్వారీ నుండి తరలివెళ్ళే మెటల్ వాహనాలకు వేబిల్లు ఉన్నట్లు దాఖలాలు కనిపించడం లేదు. అంటే పర్మిట్ ద్వారా రావాల్సిన ప్రభుత్వ ఆదాయానికి స్వయాన టీఎస్ఎండీసీ శాఖ అధికారులే తిలోధకాలు పలికినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో ఒక ప్రజాప్రతినిధి కుమారుడు తోగ్గూడెంకు సంబంధించిన క్వారీలలో అంతా తానై అక్రమ వ్యాపారాలను ప్రోత్సహించాడు. అయితే ప్రభుత్వం మారినా ఇంతటి స్థాయిలో అక్రమంగా జీరో దందా నిర్వహిస్తూ ప్రభుత్వ ఖజానాకు కోట్లలో గండి కొడుతున్నా అక్రమార్కులపై కానీ, సహకరిస్తున్న అధికారులపై కానీ చర్యలు తీసుకోవాలనే ఆలోచన ఇప్పటి ప్రజాప్రతినిధులకు కూడా కలగకపోవడం ఆశ్చర్యం కల్పిస్తుంది. గతంలో తోగ్గూడెంకు సంబంధించిన ఆయా క్రషర్ మిల్లులపై వచ్చిన పలు ఆరోపణలకు సెంట్రల్ విజిలెన్స్ కమిటీ విచారణ చేపట్టి భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయని నిర్ధారణ చేస్తూ సుమారు రూ.90కోట్లు జరిమానా విధిస్తూ సంబంధిత క్వారీలను సీజ్ చేశారు. కానీ అధికారుల అండదండలతో ఆ క్వారీలను యద్దేశ్చగా తెరిచి అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రజాప్రతినిధులు, స్థానిక జిల్లా అదికారులు ఇట్టి అక్రమ వ్యాపారంపై దృష్టి సారించి ఈ మాఫియాతో సంబంధాలు కలిగి ఉన్న అధికారులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ సొమ్మును కాపాడాల్సిందిగా ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

# వైద్యుల నిర్లక్ష్యానికి.. రెండు ప్రాణాలు బలి

(మొదటి పేజీ తరువాయి..)

ఆపరేషన్ థియేటర్‌లోకి వెళ్లి... శవమై బయటికి వస్తున్నారు... వరుస సంఘటనలు గురించి తెలిసిన వారు.. వామ్మో ప్రభుత్వ ఆస్పత్రా మేం రాముబాబోయ్ అంటూ దణ్ణం పెడుతున్నారు...” భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరంలో ఉన్న మాతాశిశు ఆరోగ్య కేంద్రం (ఎంసీహెచ్)లో డాక్టర్ల నిర్లక్ష్యంతో తల్లీబిడ్డ మృతి చెందారు. ప్రసూతి వైద్య నిపుణురాలి (గైనకాలజిస్టు) నిర్లక్ష్యం వల్ల తల్లీబిడ్డ మృతి చెందిన సంఘటన కలకలం రేపుతోంది. బుధవారం అర్ధరాత్రి జరిగిన సంఘటన జిల్లా కేంద్రంలో అలజడి రేపింది. వివరాలిలా ఉన్నాయి... సుజాతనగర్ మండలం నాయకులగూడెం గ్రామానికి చెందిన చింతా సింధు (23) బుధవారం ఉదయం 10.30 గంటలకు పురిటి నొప్పులతో ఆస్పత్రిలో చేరింది. అక్కడ విదులు నిర్వహిస్తున్న గైనకాలజిస్టు వైద్యులు ఆమెకు పరీక్షించగా సుమారు మద్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో కడుపులో బిడ్డ మరణించినట్లు స్కానింగ్‌లో నిర్ధారించారు. అత్యవసరంగా తల్లిని శస్త్ర చికిత్స చేసి కడుపులో బిడ్డను తొలగించాల్సి ఉన్నా అక్కడ విధుల్లో ఉన్న గైనకాలజిస్టు వైద్యులు నిర్లుక్ష్యంగా వ్యవహరించారు. దీంతో సాయంత్రం ఆరు గంటల సమయంలో గర్భిణీని ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లి శస్త్ర చికిత్స నిర్వహించారు. ఆ సమయంలో కార్డియాక్ అరెస్టు అయి తల్లి కూడా మృతి చెందింది. తల్లీబిడ్డ మృతి చెందడంతో మృతురాలి కుటుంబీకులు ఆస్పత్రి ఎదుట రాత్రంతా ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, టూటౌన్ సీఐ రమేష్‌లు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ విషయంపై విచారణ జరిపి మృతురాలి భర్త వీరేంద్రనరాథ్ ఫజర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతురాలికి 2019లో వివాహం కాగా మొదటి కాన్పుగా బాబు జన్మించాడు. రెండో కాన్పు నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి రాగా వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన జరిగిందని బంధువులు ఆరోపిస్తున్నారు. అయితే ప్రధానంగా ప్రభుత్వ వైద్యులుగా చెలామణి అవుతున్న చాలా మందికి ప్రైవేట్ ఆస్పత్రులు ఉన్నాయి. చికిత్స కోసం ఎంసీహెచ్‌కు వచ్చే గర్భిణీ, బాలింతలతో పాటు రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఆస్పత్రి వైద్యుల నిర్వాహకంతో ఈ సంఘటనలు తరచుగా జరుగుతూనే ఉన్నాయని పలువురు విమర్శిస్తున్నారు. ఈ మరణాలకు నిర్లక్ష్యం వహించిన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### – డ్యూటీ డాక్టర్, సిబ్బందిపై కేసు నమోదు

రామవరం ఎంసీహెచ్‌లో తల్లీబిడ్డ మృతి చెందిన సంఘటనపై కుటుంబ సభ్యులు ఆందోళన నిర్వహించడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ సమయంలో విధుల్లో ఉన్న గైనకాలజిస్టు డాక్టర్ బసంతితో పాటు ఆస్పత్రి సిబ్బందిపై కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. వైద్యురాలి నిర్లక్ష్యం కారణంగానే తల్లీబిడ్డ మరణించారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

### – మీడియాపై డీఎస్పీ ఆగ్రహం...

రామవరం ఎంసీహెచ్‌లో తల్లీబిడ్డ మృతి చెందారన్న విషయం తెలుసుకొని ఆస్పత్రి ఎదుట జరుగుతున్న కుటుంబ సభ్యుల నిరసనను కవరేజ్ చేయడానికి మీడియా రామవరం ఎంసీహెచ్‌కు వెళ్లింది. అయితే అక్కడ కవరేజ్‌లో ఉన్న విలేఖరులకు కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ ఫోన్ చేసి మీకు అక్కడ ఏం పని... మీరు అక్కడి నుంచి త్వరగా వెళ్లిపోవాలి.. లేకపోతే మీపై చర్యలు తీసుకుంటామని ఆగ్రహించడం కొసమెరుపు. మీడియా కవరేజ్‌కు డీఎస్పీ అడ్డుపడటం ఏంటని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# రైల్వే స్టేషన్ నుంచి హేమచంద్రాపురం వరకు రోడ్డు విస్తరణ అవసరం

**- హైలెవల్ వంతెన కూడా నిర్మించాలి : ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

కొత్తగూడెం, జనవరి 25 – ప్రభాతవార్త:

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి హేమచంద్రాపురం వరకు రోడ్డు విస్తరణ, హైలెవల్ వంతెన నిర్మించాల్సిన అవసరం ఉందని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. ఐడీవోసీలో జరిగిన దిశ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం, ఇల్లెందు నియోజ కవర్గాలకు చెందిన ప్రజలు అనునిత్యం ఈ రహదారిలో ఎక్కువగా ప్రయా ణం చేస్తుంటారని, కాబట్టి ఈ రోడునడ పనులను, వంతెన నిర్మాణ పనుల ను వెంటనే చేపట్టాలని, ఈ రహదారిలో జరిగే ప్రమాదాలను అరికట్టాలని రైల్వే అధికారులు, జాతీయ రహదారుల అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒక టీమ్‌గా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

చర్చించామని, ప్రగతి తెలియజేయాలని రైల్వే అధికారులను ఆదేశించారు. రైల్వే స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజేయాలని ఎంపీలు తెలిపారు. కొత్తగూడెం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్లు రద్దు చేయడంపై కమిటీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు రైల్వే అధికారులు సమాధానం ఇవ్వాలని చెప్పగా మార్చి నెలాఖరు వరకు అన్ని రైళ్లు పునరుద్దరణకు చర్యలు చేపట్టాలని రైల్వేశాఖ అధికారులను ఆదేశించారు. భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసూతి వైద్యుల నియామకానికి, ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో సదరం క్యాంపులు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతమైన చర్లలో ఆరోగ్య సేవలు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టాలని, కరోనా సమయంలో వైద్యులు ప్రాణాలను తెగించి ఒక టీమ్‌గా ప్రజలకు వైద్య సేవలు అందించాలని అభినందించారు. కమిటీ సభ్యుల సలహాలు, సూచనలు పాజిటీవ్‌గా తీసుకొని ముందుకు పోవాలని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకంలో మంజూరు చేసిన పనులు, చేపట్టిన పనులు, చేపట్టాల్సిన పనులపై సమగ్ర నివేదికలు అందజేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. నూతన మరుగుదొడ్లు నిర్మాణానికి ఎంపీడీవో కార్యాలయాల్లో ధరఖాస్తులు చేసుకోవాలని, సింగరేణి కాలరీస్ నుంచి రావాల్సిన డీఎంఎఫ్‌టీ, సీఎస్ఆర్ నిధులపై నివేదిక అందజేయాలని సింగరేణి అధికారులకు సూచించారు. తాము ప్రతిపాదించిన పనులకు కూడా పీఎస్ఆర్ నిధులు ఇవ్వలేదని చెప్పారు. తాలిపేరు ప్రాజెక్టుకు మూడు గేట్లు ఏర్పాటు చేయాలని, రానున్న సీజన్ నాటికి పంట కాలువలు పూడికతీత పనులు చేపట్టి సమృద్ధిగా పంటలకు నీరు అందించాలని వారు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ... అటవీ అనుమతులు జాప్యం వల్ల గిరి వికాసం బోర్లు వేయడంలో ఆలస్యం జరిగిందని, మార్చి మాసాంతతం వరకు పూర్తి చేస్తామని అన్నారు. కొత్తగూడెం, మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారిపై ఆర్చీలు ఏర్పాటు చేయడానికి అనుమతులు జారీ చేయాలని, జాతీయ రహదారులు ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. సదరం క్యాంపులు నిర్వహణ సమాచారం వివిధ ప్రచారం మాధ్యమాల ద్వారా తెలియజేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. ఆళ్లపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో సౌకర్యాలను కల్పనకు ప్రతిపాదనలు అందజేయాలని చెప్పారు. సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీల నియామకానికి చర్యలు చేపడతామని కలెక్టర్ సూచించారు. ఆస్పత్రుల్లో సౌకర్యాలు కల్పనకు నివేదికలు అందజేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం, వైరా ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకటరావు, డాక్టర్ రాందాస్ నాయక్, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, కమిటీ సభ్యులు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి..)

రద్దు చేశారు. ద్వారకా నగర్ లోని బోడెపుడి స్థూపం వద్ద మరో ఫ్లాట్ వివాదంలో ఘర్షణకు దారి తీసే విధంగా వ్యవహరించడం, రమణ గుట్ట ప్రాంతంలో నే కాకుండా నగరంలోని పలు ప్రాంతాల్లో భూవివాదాలకు తల దూర్చి అధికారాన్ని అడ్డుపెట్టుకొని పలువురిని బెదిరింపులకు పాల్పడిన కేసులలో పగడాల నాగరాజును ఖమ్మం టూ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది. తప్పుడు పత్రాలు సృష్టించి విలువైన భూమిని కబ్జా చేసిన శ్రీ విద్య, ఆమె భర్త పగడాల నాగరాజు లుపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. వారిని అదుపులోకి తీసుకునేందుకు ఇంటికి వెళ్లిన పోలీసులతో బట్టలు మార్చుకుంటానని చెప్పి లోపలికి వెళ్లిన శ్రీ విద్య చౌదరి కొంతసేపు హై డ్రామా చేసినట్లు పోలీసులు తెలిపారు. జరిగిన పరిణామాలపై టూ టౌన్ సిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి..)

ఈ కార్యక్రమంలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు భద్రత, బందోబస్తు, పోలీసు కవాతు రిహార్చల్స్ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. జెండా ఆవిష్కరణ, ముఖ్య అతిథి ప్రసంగం అనంతరం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను అధికారులు పర్యవేక్షణ చేయాలని, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, డీఆర్డీవో విద్యాచందన, డీఈవో సోమశేఖర్‌శర్మ, ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ, ఎస్‌బి ఏసీపీ ప్రసన్నకుమార్, ఏఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్‌సింగ్, ఆర్బన్ తహాశీల్దార్ ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సీఐలు స్వామి, అధికారులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ గురుకులంలో బాయ్స్‌ఫర్ చేంజ్

### విద్యార్థులకు ఉపాధి శిక్షణ.... ప్రిన్సిపాల్ దేవమార్కండేయులు



*కారేపల్లి,జనవరి 25, ప్రభాతవార్త :*

కారేపల్లి మండలం గాంధీనగర్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న బాయ్స్ ఫర్ చేంజ్ 2వ దశ శిక్షణ గురువారంతో



ముగిసింది. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారు విభిన్న రంగాల్లో ఉపాధి పొందేందుకు అవసరమైన నైపుణ్యాలపై శిక్షణ అందించటమే లక్ష్యంగా బాయ్స్ ఫర్ చేంజ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ ముగింపు సందర్భంగా గురుకులం ప్రిన్సిపాల్ దేవమార్కండేయులు మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యతో పాటు విద్యాయేతర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో విద్యార్థులకు శరీరం, పరిసరాలు, ఆరోగ్యం, విద్య, లింగం హక్కుల గురించి తెల్పటం జరిగిందన్నారు. 2వ దశలో హక్కులు, బాధ్యతలతో పాటు లైంగికత, లైగింక పునరుత్పత్తిపై వివరించారు. శిక్షణ్ర తీసుకున్న విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి ఈశ్వర్, వాయిస్ ఫర్ బాయ్స్ సంస్థ పీవో మహేష్‌కుమార్, శిక్షణ కోఆర్డినేటర్ సంకేత జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చైతన్యంపై ర్యాలీ




*కారేపల్లి,జనవరి 25, ప్రభాతవార్త :*

అర్హులైన ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు నమోదుతో పాటు వినియోగంపై అవగాహన కల్పించారు. అధికారులు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం కారేపల్లిలోని అధికారులు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ఓటుపై అవగాహన కల్పించారు. ఓటు హక్కు ఉపయోగాలను వివరిస్తూ బస్టాండ్ కూడలిలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... దేశ భవిష్యత్తును మార్చగల ఒకే ఒక ఆయుదం ఓటు అని, అటువంటి ఆయుధాన్ని సద్వినియోగం చేసుకోవడంలో యువత వెనక పడుతుండడం దేశ అభివృద్ధికి మంచి సంకేతం కాదన్నారు. 18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు బావి తరాలకు బాటలు వేసే విధంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ లక్ష్మీ, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్సై పుష్పాల రామారావు, ఆర్ఐ నర్సింహారావు, బీఎల్వోలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

*కామేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించేందుకు ఇప ్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసారు. వేడుకలను పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, రైతువేదికలు,విద్యాసంస్థలను ముస్తాబు చేసి త్రివర్ణపతాకాల తోరణాలతో ముంచెత్తారు.జాతీయ నాయకుల విగ్రహాలకు సైతం రంగులు వేసి ముస్తాబు చేసారు.విద్యార్దులకు వివిధ పోటీలు నిర్వహించారు.సాంస్కృతిక ప్రదర్శనల రిహీల్సల్స్ కూడా నిర్వహించారు .ప్రజలు, ప్రజాప్రతి నిధులు,రాజకీయ పక్షాల నాయకులు, విద్యార్దులు,గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపిడివో కె.విజయ భాస్కర్‌రెడ్డి, తాహాశీల్దార్ సిహెచ్ సుధాకర్,ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్, ఎవో బి.తారాదేవి,లైబ్రేరియన్

## సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలి..

### మాదారం సర్పంచ్ కార్యదర్శి



*కారేపలి, జనవరి 25, ప్రభాతవార్త :*

గ్రామ పంచాయితీకి ఆదాయ వనరులు సమకూర్చక్రమంలో పంచాయితీలోని గ్రామస్తులు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలని మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర నరేష్ నాయక్, పంచాయితీ కార్యదర్శి బానోత్ నరేష్ గురువారం పేర్కొన్నారు. మండల పరిధిలోని మాదారం గ్రామంలో ఇంటి పన్నుల చెల్లింపు పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... పెండింగ్ ఇంటి బకాయిలను ఇతర పనులను చేయడం వల్ల పంచాయితీకి ఆదాయం సమకూరుతుందన్నారు. పన్నుల బకాయిల చెల్లింపులు ప్రతి ఒక్కరూ పంచాయితీకి సహకరించాలని కోరారు. మాదారం గ్రామ పంచాయితీలో సుమారు రూ. 2లక్షల 50వేలు ఇంటి పన్ను, వృత్తి పన్నులు చెల్లించాల్సి ఉందని సాధ్యమైనంత త్వరలో బకాయిలు చెల్లించాలని వితజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయితీలు నిదుల కొరత ఉన్నందున ప్రజలు పన్నుల చెల్లింపులు అశ్రద్ద వహించవద్దని కోరారు.

## బాధిత కుటుంబానికి బీజేపీ నాయకులు ఆర్థిక సాయం



*కారేపల్లి,జనవరి 25, ప్రభాతవార్త :*

సింగరేణి మండలం చింతలపాడు గ్రామంలో ఇటీవల మృతి ఎందిన సువర్ణపాక నర్సింహారావుకు బీజేపీ నాయకులు గురువారం దశదినకర్మలకు రూ. 2,500లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్బంగా నర్సింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. అనంరతం బీజేపీ జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి మోహన్‌రాథోడ్ చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అదికారి ప్రతినిధి కల్తీ రాంప్రసాద్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రవిరాథోడ్, గంగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవల్ శిక్షణ శిబిరానికి హాజరైన మండల కాంగ్రెష్ నేతలు

*కారేపల్లి,జనవరి 25, ప్రభాతవార్త :*



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్లు శిక్షణ శిబిరం హైదరాబాద్ ఎల్‌బి స్టేడియం నందు జరిగిన కార్యక్రమానికి గురువారం సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాప్ (టోని), జిల్లా ఎస్టీ సెల్ నాయకులు గుగులోత్ భీముడు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ మజీద్ పాష, సీనియర్ నాయకులు పాటి నర్సయ్య, బాలునాయక్, గణేస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మూటాపురంలో రెండు కరెంట్ మోటార్‌లు చోరీ



*నేలకొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:*

మూటాపురం గ్రామంకు చెందిన ఇద్దరు రైతులకు సంభందించిన రెండు కరెంట్ మోటార్‌ల గడ్డలను గుర్తు తెలియని దొంగలు చోరీ చేసి ఎత్తుకు పోయిన సంఘటన గురువారం వెలుగు చూసింది. గ్రామంకు చెందిన రైతులు గుగులోత్ రాంచంద్రు, ఏలూరి ప్రవీణ్, కైలు రైతు పొలంకు నీళ్ళు పెట్టేందుకు గాను కరెంట్ మోటార్‌లు ఆన్ చేసేందుకు వెళ్ళగా కరెంట్ మోటార్‌ల గడ్డలు లేకపోవడంతో ఆవేదనకు గురైనారు. ఈ మోటార్‌ల చోరీ విషయమై బాధిత రైతులు నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. గతంలో ఇదే గ్రామంకు చెందిన పలువురి రైతుల కరెంట్ మోటార్‌లు కూడా ఈ విధంగా గుర్తుతెలియని దొంగలు చోరీకి పాల్పడటం గమనార్హం.

## యువకుడిని ఢీకొట్టిన కారు-మెరుపు వేగంతో పరారు

*బోనకల్, జనవరి 25, ప్రభాతవార్త*



మండలంలోని కలకోట బస్టాండ్ సెంటర్‌లో గురువారం మంధ్యాహ్నం సమయంలో మధిర నుండి వైరా వైపు అజాగ్రత్తగా అతివేగంతో వెళ్లుతున్న ఓ సఫారి కారు కలకోట బస్టాండ్‌లో బైక్‌పై రోడ్డు దాటుతున్న యువకుని ఢీకొంది. ఈ ఘటనలో యువకునికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కలకోట బస్టాండ్ సమీపంలో బైక్‌పై రోడ్డు దాటుతున్న యంగల్ కౌశిక్ విజయ్‌కుమార్‌ను కారు అతివేగంలో వచ్చి ఢీకొంది. అతనికి స్వల్ప గాయాలు అయ్యాయి. కారులోని నలుగురు యువకులు బాటిళ్లు చేత పట్టుకుని నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తున్నారని, స్థానికులు బైక్‌లపై వెంబడించినా ఆపకుండా వెళ్లారని, ఇలాంటి ఆకతాయిల భరతం పట్టాలని స్థానికులు కోరుతున్నారు

## కోడి పందెం స్థావరంపై పోలీస్‌ల దాడి

*పెనుబల్లి, జనవరి 25, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మండాలపాడు గ్రామంలో నిర్వహిస్తున్న కోడి పందెం స్థావరంపై వియం. బంజర్ పోలీస్‌లు దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు పందం రాయుళ్ళను అరెస్టు చేయడంతో పాటు రెండు పందెం పుంజులు, రెండు కోడి కత్తులు, రూ. 4 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

## కరోనా కాలం నష్టపోయిన సర్పంచ్‌లను అదుకోవాలి

*నిడమనూరు, జనవరి 25, ప్రభాతవార్త:*

కరోనా కాలంలో నష్టపోయిన సర్పంచ్‌లను అదుకోవాలని, సర్పంచ్‌ల కాలం పొడగించాలని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోలే డేవిడ్ అన్నారు. గురువారం నిడమనూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. రెండేళ్లు కరోనా కాలంలో మండలంలోని సరర్పంచ్‌లు పూర్తిగా నష్టపోయారని వారిని ప్రభుత్వం అదుకోవాలన్నారు. 2018 జనవరి 31న ఎన్నికైన సర్పంచ్‌లు పదవి కాలం 2024 జనవరి 31తో ముగుస్తుందన్నారు.




## సెయింట్‌ఫాల్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో 75అంకె ప్రదర్శన

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని సెయింట్‌ఫాల్స్ లూథరన్ పాఠశాల నందు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులందరూ కలిసి వజ్రోత్సవ వేడుకల ప్రాధాన్యతను తెలిపేలా 75వ అంక రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డా.కే.రాధామంజరి, ప్రిన్సిపల్ కే.అబ్రహం, ప్రాధాన్యత, ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని గోదావరి బ్రిడ్జి వద్ద ఒక గుర్తు తెలియని మగ మృతదేహం లభ్యమైంది. మృతుడిని గమనించిన స్థానికులు పోలీసులు సమాచారం అందించగా అందించగా అక్కడి చేరుకున్న పోలీసులు మృతుడికి 50 సంవత్సరాలు ఉంటాయని, నీలం రంగు ఆఫ్ చొక్కా, లుంగీ ధరించి ఉన్నాడని పేర్కొన్నారు. మృతుడి వివరాలు తెలిసిన వాళ్ళు 8712682106కు సంప్రదించాలని పట్టణ ఎస్సై మధుప్రసాద్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎస్సై రాజ్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపిన అయోధ్య శ్రీరామ జన్మభూమి ట్రస్ట్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



సాకేతపురం (సారపాక)లో ఈ నెల 21,22వ తేదీల్లో సారపాక పురవీధుల్లో శోభాయాత్రను, ఆంజనేయస్వామి వారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన బూర్గంపహాడ్ ఎస్సై రాజ్‌కుమార్‌కు అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర మండల కమిటీ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అయోధ్య రామ మందిరానికి సంబంధించిన చరిత్ర మొత్తం ముద్రించిన జాగృతి పుస్తకాన్ని వారికి బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎం.వీ.సుబ్రహ్మణం, పీ.నాగభూషణశాస్త్రి, రాజశేఖర్, సాయికిరణ్‌శర్మ, జాదవుల గోవర్ధన్, పిచ్చయ్యనాయుడు, తిరుపతి రామారావు, ఒరుగంటి సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పటిబండ్ల జయరాం కుటుంబానికి ఆర్థిక సహాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండలంలోని మొరంపల్లి బంజర భవన నిర్మాణ సంఘం సభ్యుడు పాటిబండ్ల జయరాం గురువారం అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. దీంతో భవన నిర్మాణ సంఘం కార్మికులు, యూనియన్ ఆర్థిక సహాయంతో వారి కుటుంబసభ్యులకు రూ.18వేలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. లేబర్ ఇన్సూరెన్స్ లేనివారు, లేబర్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, వారి కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చే సహాయం వారి కుటుంబాలకు ఆర్థిక సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు అలవాల సీతారాంరెడ్డి, గౌరవ సలహాదారుడు యన్నం వెంకటేశ్వరనాయుడు, యూనియన్ అధ్యక్షుడు బత్తుల వెంకట్రావు, కమిటీ సభ్యులు నగలూరి వీరారెడ్డి, చందునాయక్, పొందు దినేష్, ఏడుకొండలు, నాగేందర్, పండు, చిన్ని, తిరుపతయ్య, భవన కార్మికులు పాల్గొన్నారు.

## మృతుడికి నివాళులు అర్పించిన ఎలక్ట్రికల్ ఆర్టిజన్స్ యూనియన్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం కరెంటు ఆఫీసులో ఆపరేటర్‌గా పనిచేస్తున్న మేకల సర్వేశ్వరరావుకు ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎలక్ట్రికల్ ఆర్టిజన్స్ యూనియన్ జిల్లా నాయకులు గురువారం సర్వేశ్వరరావు భౌతికకాయానికి సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఘనంగా ఓటు హక్కు దినోత్సవ వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




14వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో బూత్ లెవెల్ అధికారులు, సూపర్‌వైజర్లు, ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకున్నట్లు దుమ్ముగూడెం తహసిల్దార్ పీ.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించడం, అన్ని పోలింగ్ కేంద్రాలలో ముగ్గుల పోటీలు వంటి కార్యక్రమాలను నిర్వహించారు. వచ్చే లోక్ సభ ఎన్నికలలో కూడా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

దుమ్ముగూడెం మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన సోంజి రాముడు(31) గత కొన్ని రోజుల క్రితం పురుగుమందు సేవించాడు. గురువారం మృతి చెందాడు. కుటుంబ కలహాల కారణంగా జనవరి 1వ తేదీన పురుగుముందు సేవించి ఉన్న రామున్ని కుటుంబ సభ్యులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందిస్తున్నారు. అతని ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతునికి భార్య సరోజిని ఉంది.

## బూత్‌లెవల్ ఏజెంట్స్ సమావేశానికి తరలిన కాంగ్రెస్‌నాయకులు

జనగామ టౌన్, జనవరి 25 ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని ఎల్‌బీస్టేడియంలో గురువారం జరిగే మండల అధ్యక్షులకు, బూత్ లెవల్ ఏజెంట్లకు నిర్వహించిన సమావేశానికి జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్చే ముఖ్య అతిథిగా హాజరవుతున్న సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో జనగామ జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు సర్వాల నర్సింగరావు, జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల నర్సిరెడ్డి, వగల బోయిన యాదగిరి, మాజీ ఎంపీటీసీ దూడల సిద్ధయ్యగౌడ్, ఎంపీటీసీ బాలరాజ్‌గౌడ్, చిలువేరు సంపత్, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, యూత్‌కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్‌యాదవ్, యూత్ కాంగ్రెస్ జనగామ మండల కోఆర్డినేటర్ బనుక ప్రభాకర్ తదితరులు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

## ఓటు ప్రజాస్వామ్యానికి ఊపిరి

రఘునాథపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :

ఓటు అనేది ప్రజాస్వామ్యానికి ఊపరిలాంటిదని తహసీల్దార్ పురం యుగంధర్ అన్నారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మండల అధికారులతో కలిసి తహసీల్దార్ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతంగా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా నిర్భయంగా ఓటువేస్తామని ప్రతిజ్ఞచేయించిన అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 18సంవత్సరాలుగా నిండిన ప్రతీ ఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, ఎంపీడీవో మహ్మద్ హాషీం, ఎస్ఐ చాగర్ల రఘుపతి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బలరాం, సర్వేయర్ మహేందర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

బచ్చన్నపేట, జనవరి 25 ప్రభాతవార్త :

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడుతాయని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ జిల్లా నాయకులు నూకల బాల్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మాపూరంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా గురువారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించగా ఈ మ్యాచ్‌కు నూకల బాల్‌రెడ్డి, నూకల మహేష్‌రెడ్డి ఇద్దరు బహుమతులను అందచేశారు. ఈపోటీలో జనగామ టీం మొదటి బహుమతి గెల్చుకోగా, రెండవ బహుమతిని లక్ష్మాపురం గెల్చుకుంది. ఈ కార్యక్రమంలో ఇమ్మడి లోకేష్, రాజిరెడినడ, నవీన్, వివేక్ పాల్గొన్నారు.



## ఘనంగా ఓటరు దినోత్సవం

కురవి,జనవరి25,ప్రభాతవార్త

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని చింతపల్లిలో పోలింగ్‌స్టేషన్ 88-89పరిధిలో సీనియర్ ఓటరు గడ్డం రాములు తోపాటు దివ్యాంగ, నూతన ఓటర్లను సన్మానించారు. సర్పంచ్ రంగన్నగౌడ్, కార్యదర్శి రమ్యశ్రీ, బిఎల్‌వోలు తార, భద్రమ్మ, హైస్కూల్ హెచ్.ఎం శంకర్‌నాయక్, వెంకన్ననాయక్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై సమాచారం ఇవ్వండి

## సిఐ శివప్రసాద్



పినపాక, జనవరి 25, ప్రభాతవార్త

సంఘ విద్రోహక శక్తులకు సహకరించ వద్దని, అనుమానస్పద వ్యక్తుల సంచారంపై పోలీసులకు సమాచారం అందించాలని ఇ.బయ్యారం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్ కోరారు. గోపాలరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని వలస ఆదివాసీ గ్రామమైన చింతలపాడులో ఇ.బయ్యారం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. శివప్రసాద్ మాట్లాడుతూ ఆదివాసీ యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా అపరిచితుల సంఘ విద్రోహ శక్తులతో ఎటువంటి పరిచయాలకు తావు ఇవ్వకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనకుండా మెరుగైన జీవనం కొనసాగించాలని సూచించారు. సంఘ విద్రోహ శక్తులతో చేతులు కలిపిన వారు కేసులతో కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. స్థానిక ప్రజల, పోలీసుల కృషి ఫలితంగా ఎలాంటి సమస్యలు లేకుండా ప్రస్తుతం వలస ఆదివాసీ గ్రామాలు ప్రశాంతంగా ఉన్నాయన్నారు. శాంతి భద్రతలే కాకుండా ప్రజల సమస్యలకు సైతం పోలీసులు కృషి చేస్తున్నారన్నారు. ఆదివాసీ గ్రామాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గ్రామాల్లో నూతన వ్యక్తులు సంచరిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు. డయల్ 100కి గాని పోలీసు శాఖ నెంబర్లకు గాని సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటప్పయ్య, స్థానిక పోలీసు సిబ్బంది సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# చలో ఆదిలాబాద్ చైతన్య యాత్రను జయప్రదం చేయండి



పినపాక, జనవరి 25, ప్రభాతవార్త

ఆదివాసీ తెగలు చట్టాలు, దళిత హక్కుల పరిరక్షణ పటిష్టంగా అమలు చేయాలని మార్చి 4న ఆదివాసీల స్వయంగా ప్రతిపత్తికి జరిగే ఉద్యమంలో చలో ఆదిలాబాద్ చైతన్య యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ పిలుపునిచ్చారు. మండల పర్యటనలో భాగంగా ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో కొమరం భీం విగ్రహానికి ఆదివాసీ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళ్లర్పించారు. చలో ఆదిలాబాద్ ఆదివాసీ జనచైతన్య యాత్ర ముగింపు మహాసభ పోస్టర్లను ఆదివాసీ నాయకులు సోలం ఆశోక్, తోలెం శ్రీనివాసరావు, కొమరం శ్రీనివాస్‌లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీ తెగల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం స్వయం ప్రతిపత్తి గల ఆదివాసీ ధార్మిక పరిషత్‌ను ఏర్పాటు చేయాలని, ఆర్ఓఎఫ్ఆర్ పకడ్బందీగా అమలు చేసి ఆదివాసీలకు పోడు భూములు పట్టాలు ఇవ్వాలన్నారు. జీఓ 3ను పకడ్బందీగా అమలు చేయాలని, నాన్ షెడ్యూల్ గ్రామాల్లో నివసించే ఆదివాసీ తెగల అభివృద్ధికి షెడ్యూల్ గ్రామాలుగా గుర్తించాలని, 1/70 ఎల్టీఆర్, పీసీ చట్టాలను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఆదివాసీ తెగల రిజర్వేషన్ ప్రయోజనాలను అక్రమంగా కొల్లగొడుతున్న వలసవాదులను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలన్నారు. అదేవిధంగా ఛత్తీస్‌ఘడ్ నుంచి వసల వచ్చిన గొండు, కోయ తెగల ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు తెలంగాణ, ఏపిలో కల్పించాలనే మేనిఫెస్టోలతో మార్చి 4వ వారంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జోడెన్ ఘాట్‌లో ఆదివాసీ చైతన్య యాత్ర ముగింపు మహాసభ ఉంటుందని తెలిపారు. ఆదివాసీ గిరిజన ప్రజలు లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన ఆదివాసీ తెగల హక్కుల చట్టాల అమలు కోసం, దళితుల హక్కుల పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలు కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సోలం ఆశోక్, రామకృష్ణ, శ్యామ్ భద్రయ్య, కొమరం శ్రీను, ప్రశాంత్, సంపత్, తోలెం శ్రీను, కురసం సారయ్య, సోలం ఆశోక్, నాగేంద్ర బాబు, వినయ్ కుమార్, బొగ్గం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిఎంఎస్ చైర్మన్‌పై అనర్హత వేటు


ఖమ్మం, జనవరి 25, ప్రభాతవార్త

తల్లాడ మండలం గంగదేవిపాడు కోఆపరేటివ్ సొసైటీ సభ్యుడిగా ఉన్న డిసిఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావుపై సహకారం సంఘాల చట్టం ప్రకారం డిఫాల్టర్‌గా గుర్తిస్తూ సభ్యత్వాన్ని రద్దు చేసింది. వివరాలిలా ఉన్నాయి... 2018 అక్టోబర్ 24న శేషగిరిరావు ఖమ్మంలోని సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రూ. 27 లక్షలను ఋణం క్రింద పొందారు. ఇందుకు గాను నెలవారీ వాయిదాల రూపంలో జనవరి 24, 2023 వరకు పూర్తి స్థాయిలో ఋణాన్ని చెల్లించాల్సి ఉంది. అయితే శేషగిరిరావు 20 ఏప్రిల్ నెల వరకు మాత్రమే దశలవారీగా ఋణాన్ని చెల్లిస్తూ వచ్చారు. ఆ తరువాత సదరు బకాయి విషయమై బ్యాంక్ అధికారులు పలు మార్లు విన్నవించినప్పటికీ బకాయి తీర్చేందుకు ముందుకు రాలేదు. సెంట్రల్ బ్యాంక్ ఖమ్మం బ్యాంక్‌కు మొత్తం 25 లక్షల 93 వేల 569 రూపాయలు బకాయిపడ్డారు. దీంతో ఆయనపై టిసిఎస్ చట్టం ఏడు 1964లోని సెక్షన్ 21 ఏ 1బి మరియు 21 మరియు సి నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తూ ఇతనిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని కోరుకుంటూ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జిల్లా సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ వారు జిల్లా స్పెషల్ క్యాడర్ డిప్యూటీ రిజిస్టర్ ద్వారా ఈ నెల 18న నోటీసులు జారీ చేశారు. దీనిపై స్పందించిన క్యాడర్ డిప్యూటీ రిజిస్టర్ ద్వారా ఈ నెల 18వ తేదీన లోన్ బకాయి మొత్తాన్ని 23 లక్షల 22 వేల ఒక వంద రూపాయలను చెల్లించినట్లు పేర్కొంటూ తాను 2020 - 2021 సంవత్సరాలలో కోవిడ్ కార ణం గా కోవిడ్ బారినపడి అనారోగ్యానికి గుర య్యానని హైద్రాబాద్ యశోద హాస్పటల్‌లో చికిత్స కోసం అడ్మిట్ అయ్యానని పోస్ట్ కోవిడ్ ఎఫెక్ట్ కారణంగా తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని వివరణలు ఇచ్చారు. ఈ వివరణలతో కోఆపరేటివ్ చట్టం ప్రకారం బకాయిలను చెల్లించడంతో డిఫాల్టర్‌గా 2021 లోనే మారినప్పటికీ చట్ట ప్రకారం బకాయి గడువు తీరే వరకు కూడా ఇతను వాయిదాల చెల్లింపుకు సిద్దపడకపోవడం పట్ల ఇతనిపై గంగదేవిపాడు ప్రాథమిక సహకార సంఘం మేనేజింగ్ కమిటి సభ్యునిగా అనర్హునిగా ప్రకటించి, తొలగించడం జరిగినట్లు తక్షణమే అమలులోకి వస్తున్నట్లు డిప్యూటి రిజిస్టర్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ ఆదేశాలలో ప్రకటించారు. దీంతో ప్రాథమిక సహకార సంఘంలో సభ్యత్వాన్ని కోల్పోయిన రాయల వెంకట శేషగిరిరావు ప్రస్తుతం కొనసాగుతున్న డిసిఎంఎస్ చైర్మన్ పదవిని కూడా కోల్పోయినట్లు అయింది.

## 27న భట్టికి పౌర సన్మానం

చింతకాని, జనవరి 25, ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఈనెల 27న చింతకానిలో జరిగే పౌర సన్మానాన్ని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు కోరారు. చింతకానిలో గురువారం ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టి తొలిసారిగా చింతకాని మండలానికి వస్తున్న సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో పౌర సన్మానం ఏర్పాటు చేసినట్టుతెలిపారు. నాగులవంచ, చిన్నమండవ, తిరుమలాపురం, కొదుమూరు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని అనంతరం సాయంత్రం ఐదు గంటలకు చింతకాని మండల కేంద్రంలోని జరిగే పౌర సన్మాన కార్యక్రమం హజరవుతారని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై పౌర సన్మానం జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిపి కొపూరి పూర్ణయ్య, కన్నెబోయిన గోపి, కూరపాటి కిశోర్, కొప్పుల గోవిందరావు, ం కొండపల్లి శేఖర్ రెడ్డి, కిలారి మనోహర్, షేక్ అబ్దుల్ మజీద్, ఒర్సు వీరభద్రం, ఆవుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.




## ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి




ఎర్రుపాలెం,జనవరి 25, ప్రభాతవార్త :

స్థానిక క్రీడా ప్రాంగణంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని కిండ్లీ రూరల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఓటరు ప్రతిజ్ఞ చేయించి ఓటుతోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని సొసైటీ గౌరవాధ్యక్షులు స్థానిక జూనియర్, డిగ్రీ కాలేజ్ అధినేత దండెం సత్యనారాయణరెడ్డి తెలపారు. అనంతరం యువతీ యువకులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువజన కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్‌గాంధీ, సొసైటీ సభ్యులు సత్యనారాయణ, చిన్న వెంకటేశ్వర్లు, గోపాలరావు, ప్రభాకర్‌రావు, వెంకట్, భూషణం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవ భారీ ర్యాలీ



బోనకల్, జనవరి 25, ప్రభాతవార్త

మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా కస్తూరిబా బాలికల విద్యాలయంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో భారీ ర్యాలీగా బయలుదేరి స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ వద్ద వివిధ శాఖల అధికారులు విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపిడిఓ బయ్యారపు అశోక్ కుమార్, ఎంపిఓ వ్యాకరణ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్ రెడ్డి, గిర్దావర్ గుగులోత్ లక్ష్మణ్, బోనకల్ పంచాయతీ కార్యదర్శి దామళ్ల కిరణ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నళిని శ్రీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ అంతోటి తిరుపతిరావు, బైపిస్టు శ్రావణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా నాగుబండి

చింతకాని, జనవరి 25, ప్రభాతవార్త

చింతకాని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా రేపల్లెవాడ గ్రామానికి చెందిన నాగుబండి వెంకట నారాయణను ఆ సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మండల కేంద్రమైన చింతకానిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలో పదిమందితో కూడిన నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నాగుబండి వెంకట నారాయణ, ప్రధాన కార్యదర్శిగా పొద్దుటూరు గ్రామానికి చెందిన వల్లా కృష్ణారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంలో అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు తెలుకుంట్ల శ్రీనివాసరావు, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : ఏజే రమేష్

ములకలపల్లి, జనవరి 25 (ప్రభాతవార్త) : బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. గురువారం ములకలపల్లిలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ కార్మికవర్గం ఎన్నో ఏళ్లుగా పోరాడి తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలు, నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకువచ్చి కార్మికవర్గానికి తూట్లు పొడుస్తుందని ఆరోపించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడానికి అయోధ్య రాముడు పేరు చెప్పి ఓట్లు దండుకోవాలని చూస్తుందని ఆరోపించారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తుందని, ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాలంటే బీజేపీని



బొందపెట్టాలన్నారు. రవాణా కార్మికులకు కేంద్రం ఇట్‌రన్ చట్టం తెచ్చి కార్మికుల మెడకు ఉరితాడులా మారిందని, ఇట్ రన్ చట్టాన్ని వెంటనే రద్దుచేయాలని, రవాణా కార్మికులకు నెలకు రూ.4500 జీవనభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీజేపీ వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు చేపట్టే దేశవ్యాప్త సమ్మెకు ప్రతిఒక్కరూ మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిట్టల అర్జున్, మండల కన్వీనర్ నిమ్మల మధు, బుగ్గా వెంకటనర్సయ్య, ఇందిర, సాయిరత్న, మస్తాన్, సంగం అంజమ్మ, కూరం నాగలక్ష్మి, నాగరాజు, సుధాకర్, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి సువర్ణ పుష్పార్చన - ఛండీహోమం

పాల్వంచ అర్బన్, జనవరి 25 - (ప్రభాతవార్త):



పాల్వంచ మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి ఆలయంలో గురువారం 108 సువర్ణ పుష్పాలతో ఘనంగా సువర్ణ పుష్పార్చన చేశారు. అదే విధంగా పౌర్ణమి రోజున నిర్వహించే ఛండీహోమం వైభవంగా జరిగింది. ముందుగా మేళతాళాలతో అమ్మవారి జన్మస్థలం వదనద నుంచి పసుపు, కుంకుమతో పూజలు చేసి అమ్మవారి మూలవిరాట్‌కు పూజలు చేశారు. దేవాలయం నుంచి యాగశాలకు అమ్మవారి ఉత్సవ విగ్రహాలను తీసుకొచ్చి మండపారాధన, గణపతి పూజలు చేయించారు. ఛండీహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. 14 మంది దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రజనీకుమారి, ధర్మకర్తల మండలి సభ్యులు చింతా నాగరాజు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, గంధం వెంగళరావు, సంకా వెంకటరామారావులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ కార్పోరేట్ ఉపాధ్యక్షుడిగా పీతాంబరం

**- కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడిగా ఎండీ రజాక్**

కొత్తగూడెం, జనవరి 25 - (ప్రభాతవార్త):





గత నెల సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థలో కార్మి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన ఐఎన్‌టీయూసీ ఘన విజయం సాధించింది. మణుగూరు, ఇల్లెందు, కొత్తగూడెం, సత్తుపల్లిలో విజయం సాధించిన నాలుగు డివిజన్ ఏరియాల్లో బాధ్యులను నియమిస్తూ ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ బాధ్యులను ప్రకటించారు. కొత్తగూడెం కార్పోరేట్‌కు పీతాంబరం, కొత్తగూడెం ఏరియాకు ఎండీ రజాక్‌లను నియమించారు. ఈ నియామకం పట్ల సింగరేణి కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి ఐఎన్‌టీయూసీ నాయకత్వం పదవులను కేటాయించడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్వాల నాయకత్వంలో తరలిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

పాల్వంచ అర్బన్, జనవరి 25 - (ప్రభాతవార్త):



ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ ఏజెంట్ల సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పాల్వంచనుంచి కార్యకర్తలు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. గురువారం ఉదయం సుమారు 150 మంది కార్యకర్తలు డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో బస్సుల్లో, కార్లలో వెళ్లి ఖర్గే సభకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, ఎల్‌డీఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు కట్టా సోమయ్య, కిషన్, రాము తదితరులు ఉన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవ అవగాహన కార్యక్రమం

ములకలపల్లి, జనవరి 25 (ప్రభాతవార్త):



జాతీయ ఓటర్ల దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని మండల పరిధిలోని తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు, హెచ్ఎం శంకర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. 18 ఏళ్ల నిండిన వారంతా ఓటుహక్కును నమోదు చేసుకుని, నమోదు చేసుకున్న యువత ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. గ్రామ, జిల్లా, రాష్ట్ర, దేశ అభివృద్ధికి మంచి నాయకుడిని ఎన్నుకునే సత్తా ఓటరుకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కిరణ్, ముత్తేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

ములకలపల్లి, జనవరి 25 (ప్రభాతవార్త) :



ములకలపల్లి మండల వనరుల కేంద్రంలో ఎంఈవో శ్రీరామమూర్తి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పుల్లారావులు పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను వేర్వేరుగా గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రవి ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎస్సై రాజమౌళిని కలిసి వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్యా శ్రీనివాస్, పూనెం పూర్ణ, రాష్ట్ర, జిల్లా బాధ్యులు శ్రీదేవి, నారాయణ, రామస్వామి, దస్రు, గీత, తేజావత్ కృష్ణ, ఎస్.వెంకటేశ్వరరావు, టి.బుల్లెయ్య, మాధవి, జయసుధ, శ్యామసుందర్, సక్కుబాయి, సిబ్బంది పాల్గొన్నారు.



## ట్రాఫిక్ సమస్య నివారణలో పోలీసులకు సహకరించాలి : ఎస్సై

ములకలపల్లి, జనవరి 25 (ప్రభాతవార్త):



ప్రతిఒక్కరూ తమ బాధ్యతను గుర్తెరిగి మసలుకుంటే అనేక సమస్యలను అధిగమించవచ్చని ఎస్సై రాజమౌళి అన్నారు. గురువారం రాత్రి జగన్నాథపురం దుకాణదారులకు ట్రాఫిక్ సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలం మొత్తంలో జగన్నాథపురం సెంటర్ ఒకటే ట్రాఫిక్ సమస్యకు ఆలవాలంగా మారిందని, వ్యాపారులు రోడ్డును ఆక్రమించడం, రోడ్డుపై వాహనాలు నిలపడమే దీనికి కారణమన్నారు. వ్యాపారంలో పోటీతత్వం మంచిదే కానీ ట్రాఫిక్ సమస్యకు అది కారణం కాకూడదన్నారు. ఈ సమస్యను అధిగమించి ప్రమాదాలను నివారించడంలో ప్రజలు, వ్యాపారులు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, మసీద్ మహ్మదీయ మైనార్టీ అధ్యక్షులు ఎండి.ఉస్మాన్‌ఖాన్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జబ్బార్, కానిస్టేబుల్ తిరుపతి, అంజి, వ్యాపారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

బూర్గంపహాడ్, (ప్రభాతవార్త) :




బూర్గంపహాడ్ మండలం కేంద్రంలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత ఉపాశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు విద్యార్థులతో రెవెన్యూ, పోలీసు అధికారులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తిరుమలచారి ఆధ్వర్యంలో విద్యార్థుల చేత, పలు శాఖల సిబ్బంది చేత ఓటరు నమోదు యొక్క ప్రతిజ్ఞ చేసి, భారతదేశంలో మానవునికి ఓటు ప్రధాన ఆయుధం అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తిరుమలచారి, ఏఎస్ఐ సత్యనారాయణ, రెవన్యూ ఇన్స్పెక్టర్లు ముత్తయ్య, వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, పొలుకొండ ప్రభాకర్, పలువురు బీఎల్‌వోలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# బోర్డాఫ్ ట్రస్టీల సమావేశంలో పాల్గొన్న మాధవ్‌నాయక్

*కొత్తగూడెం, జనవరి 25 - ప్రభాతవార్త:*

కోల్‌కత్తాలో కోల్‌భవన్‌లో 5వ సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ కోల్ ఇండియా బోర్డాఫ్ ట్రస్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్ బీఎంఎస్ తరపున మాధవ్‌నాయక్ పాల్గొన్నారు. సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ స్కీంలోని సభ్యులకు అవుట్ పేషెంట్ ట్రీట్‌మెంట్‌లో భార్యాభర్తలు ఇద్దరికీ 25 వేల చొప్పున రూ.50 వేలు ప్రతీ సంవత్సరం రీయంబర్స్‌మెంట్ చేయాలని, ట్రస్టు బోర్డు భవిష్యత్తులో కొనసాగింపునకు ఆర్థిక పరమైన విషయాలు డిపాజిట్లు తదితర విషయాలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ యోజన చేయాలని నిర్ణయించారు. భార్యాభర్తలు ఇదనదరూ



ఉద్యోగులుగా ఉంటే ఇద్దరిలో ఒకరు రిటైర్ అయిన, ఇంకొకరు పనిచేస్తుంటే వారి వైద్యానికి సంబంధించి పని చేస్తున్నటువంటి ఉద్యోగికి డిపెండెంట్‌గా పరిగణించాలని, ఇదనదరు రిటైర్డ్ అయిన తర్వాత ఈ స్కీం పరిధిలోకి వస్తారని తీర్మానం జరిగిందన్నారు.




## పాలిటెక్నిక్ కాలేజీలో జాతీయ ఓటర్ల దినోత్సవం

*చుంచుపల్లి, జనవరి 25 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ప్రిన్సిపాల్ నాగముని నాయక్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నరేందర్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఓటుహక్కు ఎలా ఉపయోగించుకోవాలి, నిజాయితీవంతమైన నాయకలను ఎలా ఎన్నుకోవాలనే విషయాలనే వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీఎల్ఏ సమావేశానికి బయల్దేరిన కాంగ్రెస్ నాయకులు

*జూలూరుపాడు, జనవరి 25 - ప్రభాతవార్త:*



ఆలిండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆధ్వర్యంలో హైదరాబాద్ వేదికగా ఎల్‌బీ స్టేడియంలో జరిగే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ సమావేశానికి పలువురు కాంగ్రెస్ నాయకులు బయల్దేరారు. జూలూరుపాడు మండలం నుంచి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు బయల్దేరిన టీపీసీసీ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నవీన్ రాథోడ్, జూలూరుపాడు మండల కాంగ్రెస్ నాయకులు వేల్పుల నరసింహారావు, కొలిపాక శ్రీనివాసరావు, గుగులోత్ శ్రీనివాసరావు, బానోత్ మంగు నాయక్, పోతురాజు నాగరాజు, కల్తి వెంకటేశ్వర్లు, సుందర్‌రావు, మిర్యాల కిరణ్‌కుమార్, సెల్వరాజు, పత్తిపాటి మోహన్, కాకటి సాయికుమార్‌లు పాల్గొన్నారు.

## వన్‌టౌన్ ఎస్సైగా రవికుమార్ బాధ్యతల స్వీకరణ

*కొత్తగూడెం క్రైం, జనవరి 25 - ప్రభాతవార్త:*



ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా కొత్తగూడెం వన్‌టౌన్ ఎస్సైగా ఎం.రవికుమార్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం గ్రామానికి చెందిన ఆయన 2012 ఏడాది బీటెక్ చదువు పూర్తి చేశారు. 2018 బ్యాచ్‌కి చెందిన ఆయన పోలీస్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. దమ్మపేటలో పనులు నిర్వహిస్తున్న ఆయనను బదిలీపై ఇక్కడికి నియమించారు.

## ప్లాంటేషన్‌ను పరిశీలించిన డీఎఫ్‌వో

*జూలూరుపాడు, జనవరి 25 - ప్రభాతవార్త:*



జూలూరుపాడు రేంజ్ రాజారావుపేట సెక్షన్ పరిధిలోని వినోభానగర్ బీట్‌లో 2022-23 సంవత్సరంలో నాటిన 14 హెక్టార్లలో ఉన్న మారుజాతి మొక్కల ప్లాంటేషన్‌ను రాజారావుపేట బీట్ పరిధిలోని 2021-22 సంవత్సరంలో 11 హెక్టార్లలో నాటిన ప్లాంటేషన్‌ను తనిఖీ చేశారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిప్పు అంటుకొని మొక్కలు కాలిపోకుండా ఫైర్‌లైన్‌ను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్లాంటేషన్‌లోకి పశువులు రాకుండా, అడవి జంతవులు వేటకు గురికాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎఫ్‌డీవో వెంట ఫారెస్టు రేంజ్ అధికారి ప్రసాదరావు, ఎఫ్ఎస్‌వో ఎండీ సలీం, ఎఫ్‌బీవో రహీం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమస్యలపై వినతి

*పాల్వంచ, జనవరి 25 - ప్రభాతవార్త:*



తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 142 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ రామారావు ఆధ్వర్యంలో గురువారం డైరెక్టర్ ఆఫ్ లేబర్ హైదరాబాద్ కృష్ణ ఆదిత్యను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఆర్టిజన్లకు సంబంధించిన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. త్వరలోనే యూనియన్ సమర్పించిన వినతి పత్రంలోని సమస్యలను పరిష్కారం అయ్యేలా చూస్తామని డైరెక్టర్ ఆఫ్ లేబర్ హామీ ఇచ్చినట్లు రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, ప్రసాద్, పుల్లారావు పాల్గొన్నారు.

## ఈ నెల 28న ప్రగతిశీల పంచాయతీ వర్కర్స్ యూనియన్ మహాసభలను జయప్రదం చేయండి

*జూలూరుపాడు, జనవరి 25 - ప్రభాతవార్త:*



ఈ నెల 28న వనపర్తిలో జరుగుతున్న తెలంగాణ ప్రగతిశీల పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఇఫ్టూ అనుబంధ టీపీజీపీడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో కార్మికులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీల్లో 60 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. 2021 సంవత్సరం పీఆర్‌సీ నివేదిక ప్రకారం అన్ని రంగాల్లో పనిచేస్తున్న కారఇ్మకులకు ముప్పై శాతం ఫిటిమెంట్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం జీవోనంబర్ 60ను విడుదల చేసిందని అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే ఈ రాష్ట్ర మహాసభలకు అందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బానోత్ ధన్వంతరావు, పంచాయతీ కార్మికులు తంబర్ల లక్ష్మీ, హనుమంతరావు, సునీత, గువరయ్య, వినోద్, రాము తదితరులు పాల్గొన్నారు.

# కేరళ తరహా ఆన్‌లైన్ యాప్‌ని తీసుకొని రావాలి : బ్రహ్మచారీ

*కొత్తగూడెం, జనవరి 25 - ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు తెలంగాణ ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం మంచి నిర్ణయమేనని, దానిని స్వాగతిస్తున్నామని, అయితే దానివల్ల ఉన్నత విద్యలు చదివి, ఉపాధి దొరకక ఆటో కార్మికులుగా చాలా మంది యువత ఆటో నడుపుకొని జీవనం కొనసాగిస్తున్నారని, ఈ పథకం వల్ల ఆటో డ్రైవర్లు నష్టపోతున్నారని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రవాణా చట్టంను హిట్ అండ్ రన్ రద్దు చేయాలని దీని వల్ల డ్రైవర్లకు ఏడేళ్ల జైలుశిక్షతో పాటు రూ.10 లక్షల జరిమానా విధించే అవకాశం ఉందని, 106 (1) (2) రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు



బ్రహ్మచారీ డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో ఏవోకు వినతి పత్రాన్ని అందించారు. ఆటో , క్యాబ్ డ్రైవర్లకు జీవనభృతి నెలకు రూ.4500 ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరన్న, దొడనడ రవి, సత్య, భూక్యా రమేష్, రాంబాబు, సమ్మయ్య, వీరభద్రం, వంశీ, నరేష్, యాకూబ్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## ఓటరు దినోత్సవ ర్యాలీ మానవహారం

*జూలూరుపాడు, జనవరి 25 - ప్రభాతవార్త:*

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం జూలూరుపాడులో ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ గుండెపుడి క్రాస్‌రోడ్ మీదుగా కొనసాగింది. చంద్రుగొండ క్రాస్‌రోడ్ వద్ద తహసీల్దార్ శారద, ఎస్సై జీవన్‌రాజుల ఆధ్వర్యంలో మానవహారం చేశారు. ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ తిరుపతిరావు, హెచ్‌సీ దైవాదీనం, పీసీ మల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



# హైకోర్టుకు చేరిన 18 ఎకరాల ల్యాండ్ పంచాయితీ

- కల్లూరి కొమరయ్యే పట్టాదారుడా..!?
- కొమరయ్య తదనంతరం కుమారుడు సంజీవరావు (సంజయ్య)కే హక్కులు..?
- బలం చేకూరుస్తున్న ధరణి... రెవెన్యూ రికార్డులు
- సంజీవరావు వారసులకే అనుకూలంగా భూమి-శిస్తు రశీదులు, పహణీలు
- మాకే అమ్మారని కొందరు... మేమే కొన్నామని మరికొందరు.. హైడ్రామా..?
- వారసత్వంగా తమకే దక్కాలని పోరాడుతున్న సంజయ్య కుమారులు
- విద్యానగర్ ల్యాండ్ పంచాయితీపై వార్త ప్రత్యేక కథనం..

**చుంచుపల్లి, జనవరి 25 – ప్రభాతవార్త:** చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ పంచాయతీ పరిధిలోని 18 ఎకరాల ల్యాండ్ పంచాయితీ ప్రస్తుతం జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ భూమి వివాదం హైకోర్టు పరిధిలో ఉన్నప్పటికీ కొంత మంది చోటామోటా నాయకులంతా కలిసి నిర్మాణ దారులతో బేరసారాలు చేసి దగ్గరుండి మరీ కట్టిస్తున్నారని వార్తలు ఇటీవల సంచలనంగా మారాయి. అయితే హైకోర్టు పరిధిలో ఉన్న భూమిలో నిర్మాణాలు చేస్తున్నారంటూ... భూ యజమానులు గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఈ భూమిలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని స్థానిక తహసీల్దార్, మండల అధికారులకు సదరు భూమిపై నిర్మాణాలు నిలపాలని ఆదేశాలు జారీ చేసి రికార్డులను సైతం పెట్టించారు. కానీ కలెక్టర్ ఆదేశాలను సైతం దిక్కరిస్తూ అంతా మేమే చూసుకుంటాం... మీరు కానివ్వండి అంటూ కొందరు చోటామోటా వైట్ కాలర్ సెటిల్‌మెంట్ ట్యాచ్ కురీనచలో కూర్చొని మరీ నిర్మాణాలు చేపిస్తూ ఇదేంటని ప్రశ్నించిన అధికారులను సైతం బెదిరింపులకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే అసలు ఈ భూమికి సంబంధించిన అసలైన పట్టాదారు ఎవరన్నది ఇప్పుడు చర్చకు దారితీసింది. అసలు ఈ భూమి ఎక్కడిది. ఎవరి నుంచి ఎవరికి సంక్రమించింది. అన్నది జిల్లాలో ప్రశ్నార్థకంగా మిగిలింది. ఈ భూమి తాలూకు పంచాయతీపై వార్తాలో ప్రత్యేక కథనం...





**– అసలు పట్టాదారుడు కల్లూరి కొమరయ్యేనా..?!**

కల్లూరి కొమరయ్య తదనంతరం ఆయన కుమారుడు కల్లూరి సంజీవరావు (సంజయ్య) అసలైన వట్టాదారులని ప్రత్యక్ష సాక్ష్యంగా ఈభూమికి సంబంధించిన డాక్యుమెంట్లు, రెవెన్యూ రికార్డులు చెప్తున్నాయని కొందరి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చుంచుపల్లి మండలం విద్యానగర్‌కాలనీ పరిధిలోని సర్వే నంబర్ 137/1, 137/3 నుంచి 137/9 వరకు 1954 నుంచి 1964 వరకు కూడా 18 ఎకరాలకు సంబంధించి భూమి యాజమానులు కల్లూరి కొమరయ్య ఉన్నారని, కొమరయ్య పేరుమీద రెవెన్యూ రికార్డు ప్రకారం 1954 , 55, 56 సంవత్సరాలు తీన్‌పాల్ పహనీ నందు పట్టాదారిగా, అనుభవ దారునిగా (ఖుర్దుకాస్తా) నమోదయ్యారని పలు రికార్డులు సైతం చెప్తున్నాయి. అంతేకాదు 1967లో అప్పటి ఇల్లెందు తహసీల్దార్ భూమిశిస్తు చెల్లించాల్సిందిగా నోటీసులు జారీ చేయగా, దానికి సంబంధించిన భూమిశిస్తును సైతం చెల్లించి రశీదులు తీసుకున్న ఆధారాలు ఉన్నాయని పలువురు వాపోతున్నారు. ఈ క్రమంలో కొమరయ్య కుమారుడు సంజీవరావు (సంజయ్య)కు వారసత్వంగా సంక్రమించిందని పలువురి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



కాగా ఈ భూమికి మాకే అమ్మాలని కొందరు... మేమే కొన్నామని మరికొందరు, విద్యానగర్ ప్రాంతంలో ఈ భూమి వద్ద అలజడులు సృష్టించడంతో పాటు అనేక మార్లు అక్కడ ఘర్షణ వాతావరణాలు సైతం జరిగాయి. ఈ భూమిలో ఇండ్లు కట్టుకున్న వారిని బెదిరిస్తూ భయభ్రాంతులకు సైతం గురిచేస్తూ ఇండ్లను ధ్వంసం చేయడంతో పాటు ఇండ్లకు నిప్పంటించిన సంఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. ఈ భూమి తమదేనంటూ కోర్టులను సైతం ఆశ్రయించారు. అయితే వారసత్వంగా ఉన్న ఈ భూమిని ఎలాగైనా తిరిగి పొందాలని కల్లూరి సంజీవరావు కుమారులు పోరాడుతున్నారు.

**– 1954 నుంచి మేమే పట్టాదారులుగా ఉన్నాం: కల్లూరి మల్లేష్ (కల్లూరి సంజీవరావు కుమారుడు)**

చుంచుపల్లి మండలం పరిధిలోని విద్యానగర్ పంచాయతీలో 18 ఎకరాలు సంబంధించి సర్వే నంబర్ 137/1, 137/3 నుంచి 137/9 వరకు 1954 సంవత్సరంలో తీన్‌పాల్ పహనీలో కల్లూరి కొమరయ్య పేరు నమోదు అయి ఉంది. ఈ భూమిలో ఒక కుంట కూడా మేం ఎవరికీ అమ్మలేదు. తప్పుడు పత్రాలు సృష్టించి కోర్టువారిని తప్పుదోవ పట్టిస్తున్నారు. వాటిని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించాను. ఈ భూమికి మాకు తప్ప ఎవరికీ హక్కులు లేవు. ఈ భూమిపై రియల్ ఎస్టేట్ మాఫియా కన్ను వేసి అక్రమ కట్టడాలు కట్టిస్తున్నారు. ఇదేంటని అడిగితే మమ్మల్ని చంపుతామని కూడా బెదిరిస్తున్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. మాకు ఏదైనా జరగకూడనిది జరిగితే దానికి బాధ్యులు వారే. హైకోర్టులో మాకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాము.

# మద్యం సిండికేట్‌పై చర్యలు తీసుకోవాలి

- ఎస్పీని కలిసిన బీఎస్పీ నాయకులు

**కొత్తగూడెం, జనవరి 25 – ప్రభాతవార్త:** నియోజకవర్గంలో నిబంధనలు విరుద్ధంగా మద్యం సిండికేట్ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జి యెర్రా కామేష్ కోరారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి జిల్లా సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన రోహిత్‌రాజ్‌కు అభినందనలు తెలిపి, నిబంధనలకు విరుద్ధంగా మద్యం సిండికేట్ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ... కొత్తగూడెం, పాల్వంచ నాయకుల అండదండలతో మద్యం వ్యాపారులు



సిండికేట్‌గా ఏర్పడి స్టాక్ పాయింట్లను ఇష్టారీతిన ఏర్పాటు చేసుకొని అక్కడి నుంచి అధిక ధరలకు మద్యం సరఫరా చేస్తున్నారని, సదరు స్టాక్ పాయింట్ల నుంచి బెల్టు షాపులకు మద్యం సరఫరా చేయడం మూలంగా గ్రామీణ ప్రాంతాల్లో తరచూ గొడవలు జరిగి లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు చేస్తున్న వారిని గుర్తించి వారి లైసెన్సు రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలోనాగులరవికుమార్,చేనిగరపునిరంజన్‌కుమార్,సాయి పాల్గొన్నారు.



## మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్న వ్యక్తి అరెస్టు

- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**చుంచుపల్లి, జనవరి 25 – ప్రభాతవార్త:** మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తునర్న వ్యక్తిని చుంచుపల్లి పోలీసులు అరెస్టు చేశారు. చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాబూక్యాంప్ ఏరియాలో ఉన్న హిందూ దేవాలయాలకు, మసీదులకు, అక్కడ నివసించే సామాన్య ప్రజల చిరునామాలకు మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఉత్తరాలు రాస్తున్న వ్యక్తిని బుధవారం పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు చెప్పారు. ఈ మేరకు గురువారం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... అశ్వాపురంలోని హెవీ వాటర్‌ప్లాంట్‌లో సీనియర్ క్లర్క్‌గా పనిచేస్తున్న గైక్వాడ్ కైలాష్‌కుమార్ అనే వ్యక్తి గత మూడు నెలలుగా మాస్కు కట్టుకొని బాబూక్యాంప్ ఏరియాలో తిరుగుతూ అక్కడ ఉన్న పోస్టు బాక్సుల్లో అసభ్యకరమైన పదజాలంతో మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా, బాబూక్యాంప్ ఏరియాలోని కొంతమంది మహిళలపై కూడా వారి శరీర భాగాలను అసభ్యంగా వర్ణిస్తూ లెటర్స్ వేసినట్లుగా అంగీకరించడం జరిగింది. గత నవంబర్ నెలలో జిహాద్ పేరుతో బాబూక్యాంప్‌లోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి బెదిరింపు లెటర్స్ పంపించిన విషయంలో ఇతనిపై మొదటి కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా లెటర్స్ పంపుతున్న ఇతనిపై చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆరు కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. నింధితుడిని చాకచక్యంగా పట్టుకున్నందుకు డీఎస్పీ రెహమాన్‌ను, చుంచుపల్లి సీఐ పెద్దన్నకుమార్‌ను, ఎస్సై ప్రవీణ్, సిబ్బందిని ఆయన అభినందించారు.

## ఓటు వజ్రాయుధం

-జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీలో వక్తలు

-మణుగూరులో మానవహారం

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి25ః**



మణుగూరు మండల కేంద్రంలో విద్యార్థులు, అధికారుల ఆధ్వర్యంలో గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజల చేతిలో ఓటు వజ్రాయుధం అని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఓటు వేసేందుకు యువతను ప్రోత్సహించేందుకు జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటారన్నారు. యువత ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించడమే కాకుండా ఓటు హక్కు ప్రాథమిక హక్కు అనే అంశంపై దృష్టి సారిస్తుందన్నారు. ముఖ్యమంగా కొత్త ఓటరును ప్రోత్సహించడం, నమోదు వంటి కార్యక్రమాలు పెంచడం జరుగుతుందన్నారు. తొలుత మణుగూరు పట్టణంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం 66 మంది బీఎల్‌వోలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎసీడీవో చంద్రమౌళి, ఎంఈవో వీరస్వామి, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, ఎస్సై ఎస్. శ్రీను, ప్రిన్సిపాల్ డాక్టర్. బి. శ్రీనివాస్, ఏపీఎం అహ్మదుల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్యలు రాకుండా చూడాలి

**నగర మేయర్ పునుకొల్లు నీరజ**

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల దానావాయిగూడెం ఫిల్టర్ బెడ్ను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ గురువారం సందర్శించారు. మున్నేరు నీటి నిల్వలను పెంచుకోవాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. రానున్న ఎండాకాలంలో ఖమ్మం నగర ప్రజలకు త్రాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలని, పూర్తిస్థాయిలో త్రాగునీరు సరఫరా చేయాలని అన్నారు. మున్నేరు చాప్ట (ఆనకట్ట) మరమ్మత్తుల పనులు ఉంటే వెంటనే చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఈ కృష్ణలాల్, ఏ.ఈ.కుమార్, ఫిల్టర్ బెడ్స్ సిబ్బంది ఉన్నారు.



## ఎస్బీఎఫ్సీ బ్యాంకులో మోసం జరగలేదు.. ఆక్షన్ అయ్యింది

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**
ఇటీవల ఓ వార్త పేపర్లో, వివిధ వార్తల మాధ్యమాల్లో ఎస్బీఎఫ్సీ బ్యాంకు ఘరానా మోసం అనే అసత్య వార్త ప్రచారం అవుతుందని, అలాంటిది ఏం జరగలేదని, ఆక్షన్ అయ్యిందని, సమాచార లోపం వాళ్ళ మాత్రమే ఇలా జరిగిందని శ్రీనివాస్నగర్కు చెందిన బాధ్యులు సుమాంజలి, సుప్రజలు అన్నారు. మా విషయంలో బ్యాంకు మేనేజర్ కృపాకర్, ఇబ్బంది మాకు ఎంతో సహకరించాలని తెలిపారు. ఆక్షన్ అయ్యి oదని చెప్పారు కానీ, అది మాకు అర్థం కాలేదని పేర్కొన్నారు.

## గిరిజన విద్యార్థులకు పరుపుల వితరణ

**చర్ల, ప్రభాతవార్త :**



చర్లలోని వనవాసి కళ్యాణ పరిషత్ కొమరంభీం విద్యార్థి నిలయం విద్యార్థులకు చర్ల గ్రామ వాస్తవ్యులు హైద్రాబాద్, మియాపూర్ జోన్ బచ్పన్ పాఠశాలల డైరెక్టర్ చిప్పా శ్రీనివాసరావు, సత్యవాణి దంపతులు పరుపులను తన తండ్రి చిప్పా లక్ష్మి నారాయణ జ్ఞాపకార్థం విద్యార్థులకు పరుపులు వితరణ అందజేశారు. ఈ సందర్భంగా గురువారం కొమురం భీం విద్యార్థి నిలయంలో పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సేవా భారతి తెలంగాణ ప్రాంత సేవా ప్రముఖ్ వాసు ఈల మాట్లాడుతూ .. హైద్రాబాద్లో పాఠశాలలు నిర్వహిస్తూ పుట్టిన గడ్డపై ఉన్న మమకారంతో ఇక్కడి విద్యార్థుల యోగ క్షేమాలు తెలుసుకుంటూ వారి అవసరాలను తీర్చడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులోను ఇక్కడి విద్యార్థులకు సహకారం అందించాలని కోరారు. కొమరం విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారని, వీరిని మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో వసతి గృహ నిర్వాహకులు కృషి మరువలేనిదని ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రాంత సేవా ప్రముఖ్ శివశంకర్, వనవాసి ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దా ఆశాలత, రాంచందర్రావు, రామాచారి, సుమన్, జవ్వాది మురళీకృష్ణ, గోగికార్, రాంలక్ష్మణ్, చిప్పా నరసింహామూర్తి, గొంది శోభన్, నిలయ ప్రముఖ్ ప్రసన్నకుమారి, సురేష్, పాల్గొన్నారు.

# జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమిషనర్**



**ఖమ్మం, జనవరి 25, ప్రభాతవార్త :**
జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై పోలీస్ కమిషనర్ సునీల్దత్తో కలిసి అధికారులు, ప్రభుత్వ ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపాల్తో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. జిల్లాలో మైనర్ విద్యార్థులు గంజాయి బారిన పడకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలకు దగ్గర ఉన్న కిరాణా, పాన్ షాపులపై నిఘా పెట్టాలని, అక్కడ సిగరేట్, పొగాకు విక్రయించకుండా చర్యలు తీసోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకం ఉన్న పిల్లలను దోషులుగా కాకుండా, బాధితులుగా పరిగణించి వారికి అవసరమైన కౌన్సిలింగ్ అందించాలని ఆయన అన్నారు. జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో విద్యార్థుల అలవాట్లను పరిశీలించాలని, మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించి, అవగాహన కల్పించాలని, ఈ దిశగా ఉపాధ్యాయులకు తగు సూచనలు చేయాలని కలెక్టర్ తెలిపారు. మాదక ద్రవ్యాల కట్టడికి తయారు రవాణాదారులపై ఉక్కుపాదం మోపాలని, పోలీస్, ఎక్సైజ్, రవాణా, విద్యా సంబంధిత శాఖలన్ని సమతన్వయంతో పనిచేయాలన్నారు. సమీక్షలో పోలీస్ కమిషనర్ సునీల్దత్ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల రవాణాపై గట్టి నిఘా పెట్టాలన్నారు. కళాశాలల్లో కౌన్సిలర్లను నియమించాలని, యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థిని పరిశీలన చేయాలన్నారు. విద్యార్థి ప్రవర్తనలో మార్పు గమనిస్తే అట్టి విషయాన్ని అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఈసమావేశంలో ఎక్సై సూపరింటెండెంట్ నాగేందర్రెడ్డి, జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి రవి బాబు, డీసీహెచ్ఎస్ డా॥ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, కళాశాలల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

# నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**
సంభాని నగర్ శ్రీసాయి క్లినిక్ నందు గురువారం బాబా వారికి ఇష్టమైన రోజుగా భావించి అందులో పౌర్ణమి సందర్భంగా సాయిబంధు శిరిడి సాయి ఆధ్యాత్మిక, సాంఘిక సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జావ భాస్కర్ ప్రసాద్ జ్ఞాపకార్థంగా ప్రముఖ వ్యాపారవేత్త నాళ్ల రంగారావు ఆధ్వర్యంలో మహాఅన్నదానం, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించామని కన్వీనర్ అవుకు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాపారవేత నార్ల రంగారావు పాల్గొన్నారు. డా.వికాస్,



డా.రచన, కత్రోజు శ్రీనివాసాచారి, పెంట్యాల రామారావు, బొల్లోజు శంకరా చారి, కిలారి రాంబాబు, నాగేశ్వరరావు, జస్వత్ బాబు, మినీ ఫంక్షన్హాల్ అధినేత ఉదారి రామకృష్ణ, లక్ష్మి మరికొందరు సహకారంతో కార్యక్రమం జరిగిందని పేర్కొన్నారు.

# ముగిసిన భారత్ సంకల్పయాత్ర

**చర్ల, ప్రభాతవార్త :**
కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రజలకు చేరువ చేసేందుకు గ్రామపంచాయతీల వారీగా కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం చర్ల మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో ఆంజనేయస్వామి విగ్రహ ఆవరణలో వికసిత్ భారత్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కో.ఆర్డినేటర్ బిట్రగుంట క్రాంతికుమార్ పాల్గొని మాట్లాడుతూ .. ప్రధానమంత్రి నరేంద్రమోడీ వీడియో ప్రకారం ఏ ప్రాంతంలో అయినా సరే గ్రామప్రజలు ఉత్సాహంగా వీక్షిస్తున్నారని తెలిపారు. అలాగే కొత్తపల్లి గ్రామ ప్రజలకు ప్రధానమంత్రి సురక్ష యోజన వంటి భీమా పథకాలు,



ఆయుష్మాన్ భారత్, సుకన్య సమృద్ధి యోజన, ఉజ్వాలా యోజన, స్వచ్ఛభారత్ కిసాన్ సమ్మాన్, కిసాన్ కార్డు, యూరియా, డీఏపీలపై ఉన్న సబ్సిడీ ఇలా అనేక కేంద్ర ప్రభుత్వ పథకాలతో లబ్ది పొందాలని సూచించారు. అలాగే గత వారం రోజులుగా మండలంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసిన బ్యాంకు, పోస్టల్, గ్యాస్, వైద్యసిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, వైద్య సిబ్బంది, పోస్టల్ అధికారులు, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.






## ప్రియదర్శినిలో నేడు, రేపు సృజనోత్సవ జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్

**మంత్రులు తుమ్మల, పొంగులేటి, ప్రముఖ సినీ హీరోయిన్ అనన్య రాక**

**ఖమ్మం విద్యా విభాగం,జనవరి 25, ప్రభాతవార్త :**
ప్రియదర్శిని విద్యా సంస్థల సృజనోత్సవ 2024 మహిళల జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ ఈ నెల 26,27వ తేదీలలో జరుగనుందని ప్రియదర్శిని విద్యాసంస్థల అధినేత డా॥ కాటేపల్లి నవీన్బాబు వెల్లడించారు. ఈ సందర్భంగా నవీన్బాబు మాట్లాడుతూ.. ఈ నెల 26,27న 2రోజులు జరిగే సృజనోత్సవ్ 2024కార్యక్రమంలో విద్యార్థులలోని సాంకేతిక పరిజ్ఞానం, సాంస్కృతిక పరిజ్ఞానాన్ని వెలికి తీయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం కేవలం ఇంజనీరింగ్, పీజీ డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంటర్మీడియట్ చదివే బాలికలకు మాత్రమే అని తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, సాంకేతిక క్విజ్, వినూత్న ప్రాజెక్టు, షార్ట్ ఫిల్మ్, వ్యాసరచన, ఉపన్యాసం, సాధారణ క్విజ్, నృత్యం, వెస్టర్న్, జానపద సాంప్రదాయం సోలో, గ్రూప్, సంగీతం, సోలో గ్రూఫ్, ఫ్యాషన్ షో, రంగోలి, మెహెంది మొదలగు సాంకేతిక, సాంస్కృతిక కార్యక్రమాలపై పోటీ ఉంటుందని తెలిపారు. 27వ తేదీన జరిగే ముగింపు సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాకతీయ విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య టి రమేష్, ప్రముఖ కవి ఫెమా కన్వీనర్ ముద్వా శ్రీనివాసరావు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజీఎం ఎ హన్మంతరెడ్డి, ప్రముఖ సినీ హీరోయిన్ అనన్య నాగళ్ళ, సినీ గాయకులు అనిరుధ్, సౌజన్య తదితరులు పాల్గొంటారని నవీన్బాబు పేర్కొన్నారు. సృజనోత్సవ 2024 కన్వీనర్గా అట్లూరి వెంకటరమణ, కో ఆర్డినేటర్గా ఎం శివకుమార్లు వ్యవహరిస్తారని నవీన్బాబు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ బి గోపాల్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్ వి రామారావు, ఎం వెంకటేశ్వర్లరావు, హెచ్ఓడీలు నర్సింహారావు, రమేష్, కుమారస్వామి, విల్సన్, హరికృష్ణ, అధ్యాపకులు, వివిధ పోటీల నిర్వాహక బృందం పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న ఖమ్మం మున్సిపల్ కమిషనర్




**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**
గురువారం 14వ జాతీయ ఓటరు దినోత్సవంను పురస్కరించుకుని హైద్రాబాద్లో జరిగిన వేడుకల్లో ఓటరు నమోదు అధికారి కేటగిరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం కార్పొరేటర్లు, పలు శాఖల అధికారులు హర్షం వ్యక్తం చేశారు.




# డిపెండెంట్‌లకు సత్వరమే ఆర్డర్లు అందజేయాలి

-మణుగూరు ఏరియా జీఎంకు

ఏఐటీయూసీ నాయకుల వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 25 :*

సింగరేణి సంస్థలో మెడికల్, కారుణ్య నియామక డిపెండెంట్‌లకు సత్వరమే అపాయింట్మెట్ ఆర్డర్స్ అందజేయాలని కోరుతూ మణుగూరు ఏరియా జీఎ దుర్గం రామచందర్‌ను గురువారం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మేకల ఈశ్వర్‌రావు, ఎండీ ఇమాముద్దీన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరులో పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలి

- డీఎస్పీకి బీఆర్ఎస్ యూత్ నాయకుల వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 25 :*



మణుగూరు పట్టణంలో వాహన పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక డీఎస్పీ ఎస్వీరాఘవేంద్రరావును గురువారం బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. మణుగూరు పట్టణంలో పార్కింగ్ చేసిన వాహనాలపై పోలీసులు చలానాలు వేస్తున్నారని, ముందు పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేసిన తర్వాత నిబంధనలకు విర్ధుంగా నిలిపిన వాహనాలపై మాత్రమే చలానాలు వేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు రుద్ర వెంకట్, బైరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వావలంభన సాధించాలి

-మణుగూరు ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 25 :*



మహిళలు సింగరేణి వృత్తి విద్య శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక స్వావలంభన సాధించాలని మణుగూరు ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి అన్నారు. ఆమె గురువారం మణుగూరు ఏరియా పీవీకాలనీ సీఈఆర్ క్లబ్ నందు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ఉచిత టైలరింగ్, బ్యూటిషియన్ కోర్సుల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ మాజమాన్యం అనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్, ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు కవిత, భాస్కర, రమ, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, సేవా సమితి సెక్రటరీ షాకీర తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్‌లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి25:*



మణుగూరు మండలం భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం(బీటీపీఎస్) నందు గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి చీఫ్ ఇంజనీర్ బి. బిచ్చన్న పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల చేతిలో ఓటు వజ్రాయుధం అని అన్నారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీటీపీఎస్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జైలర్ రామయ్యకు అభినందనలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 25 :*



జైళ్ల శాఖ ప్రధాన కార్యాలయంలో జైలర్‌గా విధులు నిర్వహిస్తున్న యడారి రామయ్యకు ప్రసిడెంట్ మెరిటోరియస్ సర్వీస్-2024 అవార్డు సాధించినట్లు తెలిపారు. మణుగూరు మండలం రామానుజవరం గ్రామానికి చెందిన యడారి రామయ్య 1999లో డిప్యూటీ జైలర్‌గా ఉద్యోగం పొంది ప్రస్తుతం ప్రిజన్ హెడ్ క్వార్టర్‌లో జైలర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. నిరుపేదకుటుంబానికి చెందిన రామయ్య ఈ స్థాయికి ఎదిగారు. రాష్ట్ర పతి అవార్డు వచ్చిన సందర్భంగా జైలర్ రామయ్యను ఆశాఖ డీజీ సౌమ్యమిశ్రాతో పాటు ఐజీలు, డీఐజీలు అభినందించినట్లు తెలిపారు.

## మణుగూరు మున్సిపాలిటీని రద్దు చేయాలి

-ఆదివాసీ సేన రాష్ట్ర నాయకులు వజ్జా జ్యోతిబసు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 25 :*



మణుగూరు మున్సిపాలిటీని రద్దు చేసి గ్రామ పంచాయతీగా చేసి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించి కేసు వేసినట్లు ఆదివాసీ సేన రాష్ట్ర నాయకులు వజ్జా జ్యోతిబసు తెలిపారు. ఆయన గురువారం మణుగూరులో ఆసంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 18 ఏండ్లుగా మణుగూరు గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కోడి నాగరాజు, పూనెం నాగరాజు, గనిబోయిన ముత్తయ్య, బందారు కృష్ణ, రామకృష్ణ, అఖిల్, చంటి, జయంత్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బూత్ లెవల్ కన్వీనర్ల శిక్షణకు పినపాక నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 25 :*

పినపాక నియోజకవర్గానికి చెంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాను సారం గురువారంహైదరబాద్ ఎల్‌బిస్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన టీపీసీసీ కమిటీ బూత్ లెవల్ కన్వీనర్ల శిక్షణకు తరలి వెళ్లి పాల్గొన్నారు. పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ చందా సంతోష్‌కుమార్, తాళ్లూరి చంద్రశేఖర్, పీరినాకి నవీన్, కృష్ణారెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణ, లతీఫ్, ఇసూబ్‌పాషా పాల్గొన్నారు.



## వాలీబాల్ టోర్నీ ప్రారంభం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని చొప్పాల గ్రామంలో శ్రీ సమ్మక్క,సారలమ్మ జాతర సందర్భంగా వివేకానంద యూత్ ఆధ్వర్యంలో గురువారం 6 మండలాల వాలీబాల్ టోర్నమెంట్‌ను స్థానిక సర్పంచ్,జవ్వాజి రాధ,జెడ్పిటీసీ కొమరం కాంతారావు, ప్రారంభించారు,ఈ ఆటలపోటీలలో కరకగూడెం, పినపాక, గుండాల ,తాడ్వాయి,ఏటూరినాగారం,మంగపేట మండలాలకు చెందిన క్రీడాకారులు నాల్గొంటున్నట్లు యూత్‌కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమానికి కరకగూడెం కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇబ్బాల్‌హుస్సేన్, సమత్‌భట్టుపల్లి సర్పంచ్ శ్రీవాణి పాల్గొన్నారు.క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..క్రీడలు మానసి ఉల్లాసంతో పాటు స్నేహభావం పెంపొందిస్తాయని ఆటల్లో గెలుపోటములు సహజమని క్రీడాకారులు ఈ విషయాన్ని గుర్తుపట్టుకోవాలని అన్నారు.క్రీడలో మంచి నైపుణ్యంతో ఆడి కప్పును కైవసం చేసుకునేందుకు పోటీపడాలన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపిఓ ఎంపిక

కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న ఎంపిఓ

*పినపాక, జనవరి 25, ప్రభాతవార్త*

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ సేవా పురస్కారాన్ని మండల పంచాయతీ అధికారి కె.వెంకటేశ్వర్‌రావు నేడు కలెక్టర్ చేతుల మీదుగా అందుకోనున్నారు. మండలంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను కలెక్టర్ ప్రియాంక అలా అవార్డును ఎంపిఓకు అందజేయనున్నారు. మారుమూల ఏజెన్సీ గ్రామమైన పినపాక మండల పరిధిలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి తన వంతుగా కృషి చేసినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉత్తమ సేవా అవార్డుకు ఎంపిక చేసింది. మండల పరిధిలో నెలకొన్న సమస్యలను స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో పరిష్కరించి ప్రజల మన్ననలు పొంది ఉత్తమ ఉద్యోగిగా సేవా పురస్కారం అందుకుంటున్న ఎంపిఓ వెంకటేశ్వరరావును పలు శాఖల అధికారులు, ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా ఎంపిఓ మాట్లాడుతూ మండల పరిధిలో పంచాయతీ అభివృద్ధిలో తాను అందించిన సేవలను గురించి సేవా పురస్కారం దక్కినందుకు గాను సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## టిటిడి దేవస్థానం అఖండహరినామ సంకీర్తనలో పాల్గొన్న గార్ల భజన మండలి

*గార్ల, జనవరి25 ప్రభాతవార్త:*

తిరుమల తిరుపతి దేవస్థానంలో దేవస్థాన కమిటీ నిర్వహించిన అఖండ రామనామ సంకీర్తనలో గార్ల రామనామ భజన మండలి పాల్గొని భజనకార్యక్రమం నిర్వహించారు. నిత్యం జరిగే అఖండ రామనామ సంకీర్తన నామస్మరణలో భాగంగా గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మధ్యాహ్నం 1గంట 30ని.ల నుండి 3గంటల 30ని.ల వరకు, తిరిగి రాత్రి 1.30గం. నుండి 3.30గం.ల వరకు ఆలయ ఆవరణంలో నిర్వహించిన అఖండ రామనామ సంకీర్తనలో టిటిడి దేవస్థాన ప్రచారమండలి తదితర భక్తులు పాల్గొని భజన నిర్వహించారు. తొలుత ఏడుకొండ స్వామిని దర్శించుకున్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు ఆయువుపట్టు






## ఆర్డీవో నర్సింహరావు

మరిపెడ,జనవరి25,ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటుహక్కు ఆయువు పట్టులా నిలుస్తుందని తొర్రూరు ఆర్డీవో నర్సింహరావు అన్నారు. గురువారం తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు సైదులు, మున్సిపల్ కమిషనర్ రాజు ఆధ్వర్యంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించిన గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించి సీనియర్ ఓటర్లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండి యువతియువకులు నూతనంగా ఓటు నమోదు చేసుకొని ఎన్నికల్లో ఆ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటర్లు ఓటు వేసేటప్పుడు నిజాయితిగా దేశ, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైందన్నారు. ఓటు వజ్రాయుధం లాంటిదని దాని ప్రాధాన్యతను గుర్తించుకొని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దారు రాజు, ఎస్సై శరత్, మున్సిపల్ మేనేజర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరా నిలిచిపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

మహబూబాబాద్, జనవరి25,ప్రభాతవార్త



మిషన్ భగీరథలో రిపేర్లు, తదితర అవాంతరాలు ఏర్పడ్డ సమయంలో నీటి సరఫరాల నిలిచిపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం కమిషనర్ ప్రసన్నరాణితో కలసి ఫిల్టర్‌బెడ్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవికాలం దృష్ట్యా ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. నీటిసరఫరాకు అవాంతరాలు ఏర్పడిన సమయంలో ప్రత్యామ్నాయంగా ఏటిగడ్డతండాలో ఉన్న ఫిల్టర్‌బెడ్ ద్వారా నీటిసరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని, వేసవిదృష్ట్యా పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో నీటి సరఫరాకు అవాంతరాలు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. వారి వెంట వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, డిఈ ఉపేందర్, ఫ్లోర్‌లీడర్‌లు చిట్యాల జనార్ధన్, వెన్నం లక్ష్మారెడ్డి, సూర్నపు సోమయ్య, అజయ్‌సారధి, కౌన్సిలర్‌లు మార్నేని వెంకన్న, పద్మసీతారాంనాయక్, వెంకన్న, పోతురాజు, డౌలాగర్ శంకర్, ఎఈ సురేష్, అంబాల శివకుమార్, నీటి సరఫరా సిబ్బంది పాల్గొన్నారు.

## కోదండరాంకు ఎమ్మెల్సీ.. ఉద్యమానికి దక్కిన గౌరవం

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి25,ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమనాయకుడు ఆచార్య ప్రొఫెసర్ కొదండరాంకు ఎమ్మెల్యే రావడం ఉద్యమానికి దక్కిన గౌరవం అని తెలంగాణ ఉద్యమకారుడు శంతన్‌రామరాజు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో ఉద్యమకారులకు తెలంగాణలో చీదరింపులు, చిత్కారాలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ ద్రోహులు పదవులు అనుభవిస్తుంటే తీవ్ర మనోవేదనకు గురైయ్యామన్నారు. మార్పు కోసం యావత్ తెలంగాన ప్రజాణికం పదేళ్ల నిరంకుశ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. తెలంగాణ ప్రజల్లో ఉద్యమకాంక్షను రగిల్చిన ప్రొఫెసర్ కొదండరాంకు ఎమ్మెల్సీ ఇవ్వడం సముచిత నిర్ణయం అన్నారు. ఎందరో విద్యార్థుల, మేధావుల బలిదానాలపై నిర్మితమైన తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా అభివృద్ధి పరుస్తుందన్నారు. అదేవిధంగా ఉద్యమకారులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి అన్ని సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం పాటుపడాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు విలువైంది



మహబూబాబాద్ రూరల్,జనవరి25,ప్రభాతవార్త

భారతదేశ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని ఇస్లావత్‌తండా గ్రామ సర్పంచ్ బొడ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని వృద్ధ ఓటర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఆర్ధిక, సామాజిక అంశాల్లో సమనత్వాన్ని సాదించలేకపోయామని అంబేద్కర్ ఓటు ద్వారా గొప్ప అవకాశాన్ని కల్పించారని అట్టి ఓటును సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అహ్మద్, వార్డు సభ్యులు బానోత్ శ్రీను, ఇస్లావత్ కేశ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటి సమస్యలను పరిష్కరించాలి



మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి25,ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారధిరెడ్డి అన్నారు. పట్టణంలోని 36వార్డులో అభివృద్ధి కుంటుపడిందని నిరసిస్తూ గురువారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన 50కోట్ల నిధులపై మున్సిపల్ చైర్మన్ ఎందుకు మౌనం వాహిస్తున్నారని ప్రశ్నించారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నిధులతో ఎందుకు మున్సిపాలిటిని అభివృద్ధి చేయలేదన్నారు. గత మూడు రోజుల నుండి సిపిఐ ఆధ్వర్యంలో 23,24,25వార్డుల్లో నాలుగు బృందాలుగా నిరసనలు తెలుపడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ మున్సిపాలిటి అభివృద్ధికి చేసింది శూన్యం అన్నారు. ఇప్పటికైనా చైర్మన్ 50కోట్ల నిధులపై స్పందించాలని లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతూనె ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, మామిండ్ల సాంబలక్ష్మి, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, మేక వీరన్న, చిరంజీవి, ప్రవీణ్, జ్ఞానేశ్వర్, భాగ్యమ్మ, మంద శంకర్, నాగార్జున, రమేష్, శ్రీకాంత్, శ్రీను, నటరాజ్, బీదర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇల్లు కూల్చివేయడంతో వ్యక్తిపై కేసు నమోదు



మహబూబాబాద్,జనవరి25,ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని బిసి కాలనీలో ఒ వ్యక్తి ఇల్లును కూల్చివేసిన సంఘటనలో కేసు నమోదు చేసినట్లు టౌన్‌పోలీస్‌స్టేషన్ ఇంచార్జ్ సిఐ రమేష్ తెలిపారు. సిఐ కథనం ప్రకారం మున్సిపాలిటి పరిధిలోని బిసి కాలనీలో సర్వేనెంబర్ 274/4లో తిమిరిశెట్టి ప్రసాద్ అనే వ్యక్తి 2014సంవత్సరంలో కర్నావత్ రాధాబాయి వద్ద స్థలాన్ని కొనుగోలు చేసి ఇల్లునిర్మించుకున్నారు. అయితే ఇటీవల రాజు అనే వ్యక్తి అట్టి స్థలం నాదే అని అతని ఇంటిని బానోత్ విజయ్‌కుమార్‌కు చెందిన టిఎస్26సి8120నెంబరు గల జెసిబితో కూల్చివేయించాడు. విషయం తెలుసుకున్న బాధితుడు ప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకొని ఇదేంటని ప్రశ్నించగా రాజు నిర్లక్ష్యంగా సమాదానం చెబుతూ అవసరమైతే చంపుతానని బేదిరించినట్లు తెలిపారు. అట్టి వ్యక్తి రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇంచార్జ్ సిఐ తెలిపారు.

# ఇల్లెందు వార్త



## సింగరేణి వ్యాసరచన పోటీల్లో విజేతలు వీరే

ఇల్లందు,అర్బన్,జనవరి,ప్రబాతవార్త25:







ఇల్లందు సింగరేణి ఏరియాలో నిర్వహించిన వ్యాస రచన పోటీలు నిర్వహించగ ఈ పోటీల్లో జీఎం కార్యాలయంలో కమ్యూనికేషన్ కోఆర్డినేటర్‌గాపని చేస్తు ఆజ్మీర కిషోర్ మొదటి బహుమతి,జీఎం కార్యాయలంలో జనరల్ మజ్దూర్‌గా పని చేస్తున్న సిలబోయిన వేణు ద్వితీయ బహుమతి,కేటీసీలో ఎంవీఅపరేటర్‌గా పని చేస్తున్న కే నవీన్ కుమార్ తృతీయ బహుమతిలు గెలుపొందినట్లు తెలిపారు.విజేతలకు నేడు నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకులసందర్భంగ జీఎం జాన్ ఆనంద్ చేతుల మీదుగా అందుకోన్నుట్లు తెలిపారు.ఇదిఇలా విజేతలకు అధికారులు,తోటీ ఉద్యోగులు అభినందనులు తెలిపారు.

## ఇల్లందు ఏరియా ఉత్తమ సింగరేణి అధికారుల,కార్మికులు వీరే

ఇల్లందు,అర్బన్, జనవరి,ప్రబాతవార్త25:




ఇల్లందు ఏరియా సింగరేణి ఉత్తమ కార్మికులు,అధికారులను యాజమాన్యం గురువారం ప్రకటించింది.ఇల్లందు ఏరియా ఉత్తమ అధికారిగా బోడనాగేశ్వరరావు, వై కుమార్‌సింగ్ ఈపీ ఆపరేటర్ వీరు కొత్తగూడెంలో జరిగే రిపబ్లిక్ డే వేడుకలో సందర్భంగా సన్మానం,మోమెంటో అందుకుంటారు.ఇక చోలేటి సంజీవ్‌చారీ (ఈపీ) వజ్జరపు శ్రీనివాస్‌రెడ్డి,జనరల్ మజ్దూర్,ఎల్లబోయిన రాములు ఈపీ అపరేటర్,బండి సీతారాములు ఫిట్టర్‌లు ఎన్నికైనట్లుతెలిపారు.వీరికి 24 ఏరియాలో నిర్వహించే గణతంత్ర దినోత్సవేడుకల సందర్బంగ వీరికి జీఎం చేతుల మీదుగా బహుమతుల అందుకోనున్నారు.

## మండలస్థాయి చెకుముకి పోటీలను విజయవంతం చేయాలి

మరిపెడ,జనవరి25,ప్రభాతవార్త

మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు జన విజ్ఞానవేధిక ఆధ్వర్యంలో నిర్వహించే మండలస్థాయి చెకుముకి పోటీలను విజయవంతం చేయాలని జనవిజ్ఞానవేధిక మండల అధ్యక్షుడు బయ్య రామ్మోహన్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీతారాంపురం పాఠశాలలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న ఉదయం 11గంటలకు మున్సిపాలిటి కేంద్రంలోని కనకదుర్గ ఫంక్షన్‌హాల్‌లో చెకుముకి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చెకుముకి పోటీ పరీక్షలతో విద్యార్థుల్లో సైన్స్ పట్ల అబిరుచులు పెరుగుతాయన్నారు. నేటి సమాజంలో ప్రతి విద్యార్థి విజ్ఞానశాస్త్రంపై మక్కువ పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి పూల్‌చంద్, నోడల్ అధికారి అనితాదేవి, ప్రధానోపాధ్యాయులు రామచంద్రు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కన్వీనర్ సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,జనవరి25,ప్రభాతవార్త

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం హామాలి కార్మికులకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్‌లతో ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. గురువారం సిఐటియు కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి వీరభద్రం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాదించుకున్న 44కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్‌కోడ్‌లు తెచ్చిందని వెంటనే లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హామాలీ కార్మికులకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలని, 55సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు.

# పంచాయతీ నిధుల దుర్వినియోగంపై గ్రామసభలో నిలదీత

## -పంచాయతీ కార్యాలయానికి తాళం వేసిన గ్రామస్తులు-పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వార్డు సభ్యులు

దమ్మపేట, దమ్మపేట విజెన్సీ, జనవరి 25, ప్రభాతవార్త: మండల కేంద్రం దమ్మపేట మేజర్ గ్రామ పంచాయతీలో గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగంపై అధికారులను గ్రామస్తులు నిలదీశారు. పంచాయతీలో రూ.30,98,650ల నిధులను సర్పంచ్, ఉప సర్పంచ్‌లు దుర్వినియోగం చేశారని డిపిఎల్‌ఓ నిర్ధారించి వారి ఇరువురిని సస్పెండ్ చేశారని అయితే అదే నిధులు దుర్వినియోగంపై తాజాగా విచారణ జరిపి సుమారు రూ.5లక్షల పై చిలుకు





దుర్వినియోగం జరిగినట్లు చెప్పడంపై గ్రామస్తులు అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి పూర్తి రికవరీ చేయాలని గ్రామస్తులు గ్రామ సభలో పట్టుబట్టారు. అంతే కాకుండా గ్రామ సభకు సర్పంచ్,ఉప సర్పంచ్‌లు గైర్హాజరు కావడంపై కూడా అనేక అనుమానాలు ఉన్నాయని తక్షణం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు, ఇతర పార్టీలకు చెందిన నాయకులతో కలిసి పంచాయతీ కార్యాలయానికి తాళాలు వేశారు. ఈ గ్రామ సభలో వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, ఇతర అధికారులు పాల్గొనగా సిపిఐ జిల్లా కార్యదర్శి యార్లగడ్డ భాస్కర్‌రావు, టిడిపి నాయకులు ఎండి వలిపాషా, గడ్డిపాటి సత్యం గ్రామస్తులు పలువురు పంచాయతీ కార్యాలయానికి తాళం వేసిన వారిలో ఉన్నారు.

**పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు:**

పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగంపై వార్డు సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. పంచాయతీలో దాదాపు రూ.30లక్షలు దుర్వినియోగం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి విచారణలో తేలగా ఆయన షోకాజ్ నోటీస్‌లను సర్పంచ్,ఉప సర పంచ్‌లకు ఇచ్చారని కాని ఇప్పుడు రూ.5లక్షల చిల్లర దుర్వినియోగం జరిగినట్లు ఎంపిడిఓ ద్వారా నోటీస్‌లు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయాలపై నేడు జరిగిన గ్రామ సభలో సర్పంచ్ ఎట్టి సమాధానం చెప్పలేదని ప్రజాధనం దుర్వినియోగం చేసి ఆరోపణలు ఎదుర్కొంటున్న



సర్పంచ్, ఉప సర్పంచ్‌లపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజాధనం రికవరీ చేయాలని తమ ఫిర్యాదులో గ్రామ వార్డు సభ్యులు కోరారు.




## .ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల డ్యూటీ డాక్టర్లను నియమించాలి



దమ్మపేట రూరల్,జనవరి25 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు పనిచేసే వైద్యులను నియమించాలని భద్రాద్రి జిల్లా దిశ కమిటీ సభ్యులు, మండలపల్లి ఉపసర్పంచ్ గారపాటి సూర్యనారాయణ కోరారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన్ లో కలెక్టర్ ప్రియాంక అల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.మండలంలో అధనపు అంబులెన్స్ కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు.నేషనల్ హైవే పై మండలపల్లి నుండి ముష్టిబండ వరకు సెంట్రల్ లైటింగ్ , సైడ్ డ్రైన్స్ ఏర్పాటు వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.ప్రతి గ్రామంలో అధనపు విద్యుత్ స్తంబాల ఏర్పాటు,ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన, జాతీయ ఉపాధిహామీ, జిల్లా ఖనిజ నిధి ట్రస్ట్ నుండి బీటి రోడ్ ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని ప్రతిపాదించగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## వృద్ధులకు బట్టలు పంపిణీ



అశ్వారావుపేట రూరల్, జనవరి 25 ప్రభాతవార్త: జిఎస్ఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక అమ్మసేవా సదనంలోని వృద్ధులకు బట్టలు, పండ్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ అధ్యక్షులు గడ్డమనుగు రవికుమార్ మాతృమూర్తి శంకుతల పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు బట్టలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మసేవా సదనంకు ఫౌండేషన్ తరపున తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ జనసేన ఇంచార్జి చిర్రి బాలరాజు, ఫౌండేషన్ ప్రతినిధులు గీతా, చందు, వలి, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అనసూయ, రాంబాబు, సలీం, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా దిశా సమావేశంలో పాల్గొన్న ఎంపిపి

అశ్వారావుపేట రూరల్, జనవరి 25 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటి సమావేశంలో స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొన్నారు. ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ ఎంపి మాలోత్ కవిత, జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మండలంలో నెలకొన్న పలు సమస్యలపై ఎంపిపి ప్రస్తావించారు. ముఖ్యంగ అశ్వారావుపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు మార్చురీ రూమ్ ఏర్పాటు చేయాలని, 108 అంబులెన్స్‌కు మెయిన్‌టెంట్ కోసం నిధులు కేటాయించాలని, ఇతర సమస్యలపై ప్రస్తావించారు.

## నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్‌పై పోలీస్ ప్రత్యేక దృష్టి



అశ్వారావుపేట అర్బన్, జనవరి 25 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నెంబర్‌ప్లేట్ ట్యాంపరింగ్‌పై అశ్వారావుపేట పోలీస్‌లు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో స్పెషల్‌డ్రైవ్ జరిపి నెంబర్ ప్లేట్ సరిగ్గా లేకపోయినా, కనిపించకుండా నెంబర ప్లేట్‌ను ఉంచినా, మాస్క్ వేసిన నెంబర్ ప్లేట్‌తో నడిపిన కేసులు నమోదు చేపట్టారు. నెంబర్‌ప్లేట్ ట్యాంపరింగ్‌లో తొలిసారి చిక్కిన వాహన దారులకు వెంటనే వాటిని సరిచేసుకోవాలని, పునరావృతం అయితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని సిఐ హెచ్చరించారు. కావున వాహన దారులు నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాల వలన నేరాలకు ఆస్కారం ఉంటుందని అలా జరగకుండా చూడాల్సిన అవసరం ప్రజలందరి మీద ఉందన్నారు. తరచూ జరిగే రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా మద్యం సేవించడం, అతివేగం, రోడ్డు నిబంధనలు పాటించక పోవడంతో జరుగుతున్నవేనని వాటి నివారణకు ప్రజలందరూ సహకరించాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. కావున వాహన దారులు సూచనలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు.

## ఘనంగా ఓటరు దినోత్సవ కార్యక్రమం

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: మండల కేంద్రం అశ్వారావుపేటలో జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో విద్యార్థులతో మానవహారం నిర్వహించి ఓటుప్రాధాన్యతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తహశీల్దార్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రజా స్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రతీ ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన తరువాత ఓటుహక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ నాయకుడికి ఎంపి పరామర్శ



దమ్మపేట రూరల్,జనవరి25 ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డాకుల రాజేశ్వరరావుకు ఇటీవల హృద్రోగ సమస్య రావడంతో, ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు గురువారం పరామర్శించారు. మండలంలోని పట్వారిగూడెం గ్రామంలో దొడ్డాకుల రాజేశ్వరరావు నివాసానికి వెళ్ళి ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి పలు జాగ్రత్తలు చెప్పారు. పార్టీ పరంగా అన్ని విధాలుగా సహకరిస్తామని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు,అశ్వారావుపేట ఎంపిపి జల్లిపల్లి శ్రీరామ మూర్తి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు,గారపాటి సూర్యనారాయణ, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు,దమ్మపేట ఉపసర్పంచ్ దారా యుగంధర్,స్థానిక నాయకులు రెడ్డిమల్ల నాగయ్య,బొల్లికొండ ప్రభాకర్,మండవ సత్య,సోడెం గంగరాజు,తదితరులు ఉన్నారు.




# వైరాలోయాకూబ్‌షావలి ఉరుసు మహోత్సవం

## ఈ నెల27న గంధం, 27న కందిల్ ఊరేగింపు



వైరా,జనవరి25,(ప్రభాతవార్త): వైరా బ్రాహ్మణపల్లిలో హజరత్ సయ్యద్ యాకూబ్‌షావలి ఉరుసు మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు షేక్ అబ్దుల్‌రెహమాన్, షేక్ యాకూబ్‌అలి తెలిపారు. ఈ నెల27వ తేదీన గంధం సమర్పణ, 28వ తేదీన సాయంత్రం 8గంటలకు కందిల్ ఊరేగింపు ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. కందిల్ ఊరేగింపును సాంప్రదాయం ప్రకారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ప్రారంభిస్తారని వారు పేర్కొన్నారు. ఇక్కడ జరుగుతున్న ఉరుసు మహోత్సవాలను గత 26 సంవత్సరాలుగా స్థానిక శాసనసభ్యులుగా ఎవరు ఉంటారో వారే ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుంది. వైరా శాసనసభ్యులతో పాటు మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, బ్రాహ్మణపల్లి వార్డు కౌన్సిలర్ ఫణితి ఉష ఉత్సవాల్లో పాల్గొంటారని వారు తెలియజేశారు. గత 26 సంవత్సరాలుగా వైరాలో యాకూబ్‌షావలి ఉరుసు మహోత్సవాలు మేళతాళాలతో పెద్ద ఎత్తున జరుగుతున్నాయని, భక్తుల సహకారంతో ఈ సంవత్సరం కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. భక్తులు 28న కందిల్ ఊరేగింపు ప్రారంభ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలో జవ్వాజి శౌర్య జన్మదిన వేడుకలు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా నిలవాలి: జవ్వాజి నాగరాజు



వైరా,జనవరి25,(ప్రభాతవార్త): వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు జవ్వాజి నాగరాజు, జవ్వాజి అశ్విని దంపతుల కుమారుడు జవ్వాజి శౌర్య పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు అండగా నిలబడి విద్యార్థుల మధ్య శౌర్య జన్మదిన వేడుకలను నిర్వహించారు. తాటిపూడి ప్రాథమిక పాఠశాలలో శౌర్య పుట్టినరోజును పురస్కరించుకొని విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తాటిపూడిలోని ప్రాథమిక పాఠశాలకు ప్రాథమికోన్నత పాఠశాలకు, కొష్టాల పాఠశాలకు జింకలగూడెం పాఠశాలకు, 5 అంగన్‌వాడీ కేంద్రాల విద్యార్థిని, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు జవ్వాజి నాగరాజు, అశ్విని మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతనందించి వారి విద్యాభివృద్ధికి అండగా నిలవాలని, రానున్న రోజుల్లో తాటిపూడి, జింకలగూడెం పాఠశాల విద్యార్థుల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ మాటానడుతూ పుట్టినరోజు వేడుకలు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల మధ్య జరుపుకొని వారికి సామాగ్రి, నోట్ పుస్తకాలు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా జవ్వాజి నాగరాజు,అశ్విని దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.రామచంద్రయ్య, తాతా నిర్మల, పంచాయతీ కార్యదర్శి వేణు, సిబ్బంది రామకృష్ణ, జె.వెంకటేశ్వర్లు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పిడియాల వినోద్, కటుకూరి శ్యామ్, సాయి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మాలతి, రాణి, కిరణ్, గ్రామస్తులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆరోగ్య సేవలలో గ్రామీణ వైద్యుల సేవలను వినియోగించుకోవాలి...





కారేపల్లి, జనవరి 25, (ప్రభాతవార్త): మారుమూల ప్రాంత గ్రామాలలో సైతం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వ ఆరోగ్య సేవలలో భాగస్వాములను చేసి వినియోగించుకోవాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డా॥ పిట్టల నాగేశ్వరరావు గురువారం కోరారు. సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డులో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సింగరేణి మండల కమిటీని డా॥ పిట్టల నాగేశ్వరరావు అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సింగరేణి మండల అధ్యక్షులుగా మండేపూడి వీరయ్య చౌదరి, గౌరవాధ్యక్షులుగా దాసరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా గణితి సైదులు, గుగులోతు కృష్ణ, గుగులోతు శివ, మండల ప్రధాన కార్యదర్శిగా ఆకారపు రఘు, మండల సహాయ కార్యదర్శులుగా బండి వెంకటేశ్వర్లు, షేక్ హైమద్ పాష, రఫీలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.... గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేసి గుర్తింపు నివ్వాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 11న జిల్లా మహాసభ ఖమ్మం పట్టణంలోని కృష్ణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, రాష్ట్ర అనుభవ వైద్యులు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్, ముదిరాజ్ పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి, జిల్లా సహాయ కార్యదర్శి గరిడేపల్లి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం




కారేపల్లి,జనవరి 25, (ప్రభాతవార్త): నిరుపేద కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. కారేపల్లి 10వ వార్డు మెంబర్ ఎస్‌కె గౌస్ ఉద్దీన్ గురువారం కారేపల్లి గ్రామానికి చెందిన కరీం (లేటు) కుమార్తె వివాహానికి రూ. 5వేలు సాయం అందజేసి ఎస్‌కె గౌస్ ఉద్దీన్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ నగదును అంద జేసిన వారిలో ఎండి ఖలీల్ ఖాన్, షేక్ సద్దాం హుస్సెన్, షేక్ మున్వర్, పిరోజ్షా, షేక్ అబ్దుల్ వాహేబ్, షేక్ మెహి, షేక్ రహీమ్, షేక్ సలీం, ఇలియాజ్, సోను అజార్,ముస్తఫా పాల్గొన్నారు.

## మమత మెడికల్ కాలేజీకి శరీరాన్ని దానం చేసిన కర్నాటి కళ్యాణి



వైరా,జనవరి25,(ప్రభాతవార్త): శ్రీనగర్ కాలనీ నివాసి కర్నాటి వెంకటరెడ్డి, సుశీలం దంపతుల మూడో కూతురు కర్నాటి కళ్యాణి(47) ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీకి తన శరీరాన్ని దానం చేశారు. గురువారం కర్నాటి కళ్యాణి మరణానంతరం తన మొత్తం శరీరాన్ని మమత మెడికల్ కళాశాలకు దానం చేస్తూ అగ్రిమెంటు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కర్నాటి కళ్యాణి మాట్లాడుతూ జీవించి ఉన్నప్పుడే కాదు చనిపోయిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడాలని, తన శరీరాన్ని దానం చేశానని అన్నారు. మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని, బ్రతికి ఉన్నప్పుడే కాదు మరణించిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడే విధంగా ఆలోచించడం అభినందనీయమని అన్నారు. చనిపోయిన తర్వాత మన శరీరం నిరుపయోగంగా మట్టిలో కలిసిపోవడం కంటే వైద్య పరిశోధనలకు ఉపయోగపడటం భవిష్యత్తు తరాలకు మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, కర్నాటి కళ్యాణి, డాక్టర్ ఉదయ్, డాక్టర్ కల్పన, ఎడ్వర్ తల్లపురెడ్డి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాగూర్‌లో ఘనంగా ఓటరు దినోత్సవం




వైరా,జనవరి25,(ప్రభాతవార్త): స్థానిక రాగూర్ విద్యాసంస్థల్లోని క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. రాగూర్ విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కు ద్వారా సరైన నాయకుడిని ఎన్నుకోవాలని, డబ్బులకు, ప్రలోభాలకు గురికాకుండా నిక్షప్రాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, అప్పుడే మన ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడుతుందని అన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, కృష్ణారావు, మజీద్, వేణు, నరేందర్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన టీఆర్ఎస్ నేత వీరన్న

కారేపల్లి,జనవరి 25, (ప్రభాతవార్త): మండల పరిధిలోని అప్పాయిగూడెం పంచాయితీ భీక్యాతండా గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ రాజేష్ సోదరుడు భూక్యా సాయి, అనితల వివాహ వేడుకకు బీఆర్ఎస్ నేత అజ్మీర వీరన్న పాల్గొని నూతన జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ, ఉప సర్పంచ్ రాజేష్, మాజీ ఎంపీటీసీ సుక్య నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత చేతుల్లోనే భారత భవిష్యత్తు




## నమోసమదత సమ్మేళనంలో ప్రధాని మోది





సత్తుపల్లి-ప్రభాతవార్త

దేశభవిష్యత్తు యువత చేతుల్లోనే ఉన్నదని భారత ప్రధాని నరేంద్రమోది అన్నారు. నమోసమదత సమ్మేళనం సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యదర్శి పాల.నాగసురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో సత్తుపల్లి కళాభారతి ఆడిటోరియంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వర్చువల్‌గా ఆయన ప్రసంగించారు. 2020-2027 మధ్య కాలంలో దేశాన్ని విశ్వగురువుగా నిలబెడతామన్నారు. యువత శక్తిని పెంపొందించేందుకుగాను ఇప్పటికే ఐఐటి,ఐఐఐటి, యూనివర్సిటీలు, వైద్యకళాశాలలు, ఎయిమ్స్, జాతీయ రహదారులు, నౌకాయానాలు, విమానాశ్రయాలు, పలు పారిశ్రామిక ప్రగతి, ఇదంతా చేపట్టామన్నారు. ముద్ర రుణాలు, విశ్వకర్మయోజనలో భాగంగా 18రకాల చేతివృత్తులవారికి ఉపాధి వంటివి ఎన్నో సమకూర్చామన్నారు. గ్యాస్‌కనెక్షన్లు, ఆర్టికల 370 ఎత్తివేత, అయోధ్యలో రామాలయ నిర్మాణం జాతిమొత్తానికీ తెలిసిన అంశమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్ మాట్లాడుతూ పల్లెల్లో సిమెంట్‌రోడ్లతో పాటుగా, జాతీయ రహదారుల నిర్మాణం నిజంగా అద్భుతమని కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుదర్శన్‌మిశ్రా, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాలనాగ సురేంద్రరెడ్డి, మైనార్టీ మోర్చా నాయకులు రహంతుల్లా, మండల మోర్చా అధ్యక్షులు ఎస్‌కె.సుబాని, సత్తుపల్లి మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, పెద్దసంఖ్యలో ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బ్యాంక్ భీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి



కల్లూరు, జనవరి 25, ప్రభాతవార్త

బ్యాంక్ భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆనంద్ ఖాతాదారులను కోరారు. కల్లూరు మండల పరిధిలోని తూర్పు లోకారం, పడమర లోకారం, పుల్లయ్య బంజర గ్రామాలలో ఖాతాదారులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఖాతాదారులు పంట ఋణాలు, ముద్ర ఋణాలు, వ్యాపార ఋణాలు తదితర ఋణాలు తీసుకున్న లబ్దిదారులందరూ సకాలంలో ఋణాలు చెల్లించాలని కోరారు. మండలంలో కేంద్ర ప్రభుత్వం పలు శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ ఏఈఓ దీపక్ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి నిచ్చే మెళకువలను తెలిపారు. వైద్యులు నవ్యకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ కాన్పులు ప్రభుత్వం కల్పిస్తున్న ఆరోగ్య పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్య, వైద్య, ఆరోగ్య పంచాయితీ రాజ్ తదితర శాఖలలో కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పలు శాఖల అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశా, అంగన్‌వాడీ, పంచాయితీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఓటు అనే ఆయుధంతో తల్లిదండ్రులను చైతన్యపరచాలి

### - విద్యార్థులకు తహశీల్దార్ పిలుపు

తల్లాడ, జనవరి 25, ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంపై గౌరవం ఉన్న ప్రతి ఒక్కరు ఓటు అనే ఆయుధం ద్వారా సమర్ధవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలని తహశీల్దార్ వి. రవికుమార్ విజ్ఞప్తి చేశారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ వి. రవికుమార్, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి ర్యాలీ



నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఓటును నిజాయితీగా వేసినప్పుడే సార్ధకత లభిస్తుందని, డబ్బు, మద్యానికి బానిసై ఓటు వేస్తే ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుందని, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా ఎదగాల్సిన




విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులను ఓటు అనే ఆయుధంతో సమర్ధవంతమైన నాయకులను ఎన్నుకునే బాధ్యతీ తీసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిడవిల్లాలంటే సమర్ధవంతమైన నాయకులను ఎన్నుకోవాలని కోరారు. ర్యాలీ అనంతరం తహశీల్దార్ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎఈ యం. అశోక్, ఏపిఓ కోటయ్య, గిర్దావర్లు ఎం. భాస్కర్, శ్రీనివాసాచారి, ఎఎస్ఓ తిరుపతిరావు, ఉపాధ్యాయులు ఉంగరాల వెంకటేశ్వరరావు, దగ్గుల కమలాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

అన్నపురెడ్డిపల్లి, జనవరి 25, ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ విద్యాలయాలలోఓటు విలువ, ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వినియోగం, ఎన్నికల నిర్వహణపై మాక్ పోలింగ్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాధ్యత కలిగిన ప్రతి పౌరులు ఓటుహక్కు వినియోగించు కోవాలంటూ నినాదాలతో విద్యార్థులచే గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు.

## మనస్వి పార్థీవదేహానికి ఎమ్మెల్యే నివాళులు



తల్లాడ, జనవరి 25, ప్రభాతవార్త

మండల పరిధిలోని ముద్దునూరు గ్రామానికి చెందిన మాజీ సొసైటి చైర్మన్ నల్లమోతు మోహన్‌రావు మనుమరాలు వాసిరెడ్డి మనస్వి మృతిచెందగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్‌లు గురువారం మనస్వి పార్థివదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లాడ ఈఓను సన్మానించిన జర్నలిస్టులు



తల్లాడ, జనవరి 25, ప్రభాతవార్త

తల్లాడ మేజర్ పంచాయితీ ఈఓగా విధులు నిర్వహించి, బదిలీపై పెద్ద తండా వెళుతున్న సువర్ణ ఉమను గురువారం తల్లాడ జర్నలిస్టులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ ఎండి. బహూదూర్‌తో పాటు జర్నలిస్టులు ఆమెను శాలువాలు, పూలమాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సురేందర్‌రెడ్డి, గొడ్ల బాబూరావు, యం. అప్పిరెడ్డి, షేక్ మెహరాజ్, బిసి అబ్దుల్ మాలిక్, పంచాయితీ సిబ్బంది చందు, వేలాద్రి, బాబు, మల్లిక తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ



కల్లూరు, జనవరి 25, ప్రభాతవార్త

ఓటర్ దినోత్సవం సందర్భంగా కల్లూరులోని పలు శాఖల అధికారులు మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నీతి నిజాయితీగా విధులు నిర్వహిస్తూ ఓటును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటును వినియోగించుకుంటున్నామని, అదే ప్రచారాన్ని గ్రామాలలో చేస్తున్నామని, మంచి సేవలను అందించే వారికే వజ్రాయుధం లాంటి ఓటును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఏఓ శ్రీనివాసరావు, డిటి వెంకటేశ్వరరావు, తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడిఓ రవికుమార్, డిటి బాబ్జి ప్రసాద్, ఎంపిడిఓ, తహశీల్దార్ కార్యాలయాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బహిరంగ సభకు తరలివెళ్ళిన బూత్ లెవెల్ నాయకులు

తల్లాడ, జనవరి 25, ప్రభాతవార్త



హైద్రాబాద్ ఎల్‌బి స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు గురువారం తల్లాడ మండలం నుండి కాంగ్రెస్ బూత్ లెవెల్ నాయకులు తరలివెళ్ళారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ బహిరంగ సభకు హాజరు కానున్న నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలపై కాంగ్రెస్ పెద్దలు దిశా నిర్దేశం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందు శ్రీనివాసరావు, నాయకులు మారెళ్ళ మల్లిఖార్జున్‌రావు, వద్దే రామారావు, దగ్గుల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధుకాన్ షుగర్స్ చెరకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**-చెన్నారం పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు చింతనిప్పు సైదులు డిమాండ్**

*నేలకొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:*
చెరకు రైతుల పెండింగ్ బిల్లులను మధుకాన్ షుగర్స్ యాజమాన్యం వెంటనే చెల్లించాలని చెన్నారం పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు చింతనిప్పు సైదులుడిమాండ్ చేసారు. గురువారం చెన్నారం నందు ఆగ్రామ పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు చింతనిప్పు సైదులు విలేకరులతో మాట్లాడారు. మధుకాన్ షుగర్స్‌ను నమ్ముకుని ఎంతో మంది రైతులు చెరకు పంటను పండిస్తున్నారని ఆయన చెప్పారు. ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేసినా రైతులకు చెరకు బిల్లులు చెల్లించక జాప్యం చేస్తుండటంతో ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఆయన చెప్పారు. గత ఏడాది నవంబర్ 26వ తేదీన మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో చెరకు క్రషింగ్ ప్రారంభమై ందని, దాదాపు లక్ష పదివేల టన్నుల చెరకు క్రషింగ్ జరిగిందని ఆయన చెప్పారు. కానీ నేటి వరకు కేవలం ఒక్క బిల్లు మాత్రం చెల్లించారని ఆయన చెప్పారు. బిల్లులు రాకపోవడంతో రైతులతో పాటు, చెరకు నరికిన కూలీలు కూడా ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. రైతులు అప్పులు తెచ్చి రైతులు చెరకు పంట పండిస్తున్నారని ఆయన అన్నారు. నెలలు గడుస్తున్నా రైతులు కూలీలకు కూలీ డబ్బులు ఇవ్వక పోవడంతో చెరకు నరకకుండానే కూలీలు వెళ్ళి పోతున్నారని ఆయన చెప్పారు. ఇంకా ఫ్యాక్టరీలో దాదాపు 1లక్షా 10వేల టన్నుల చెరకు క్రషింగ్ జరగాల్సి ఉందని ఆయన చెప్పారు. ఒకప్రక్క సాగర్ కాలువలలో నీరు రాక చెరకు పంటలు ఎండిపోతున్నాయని, మరొక ప్రక్కన ఫ్యాక్టరీ వారు చెరకు బిల్లులు చెల్లించక



పోవడంతో రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా మధుకాన్ షుగర్స్ యాజమాన్యం చెరకు రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే పెండింగ్ చెరకు బిల్లులను చెల్లించి చెరకు రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.

## కొత్తకొత్తూరులో ముగ్గుల పోటీలు

*నేలకొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:*



జాతీయ ఓటర్‌ల దినోత్సవంను పురస్కరించుకుని గురువారం కొత్తకొత్తూరు గ్రామం నందు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలను కొత్తకొత్తూరు గ్రామ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తకొత్తూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు మెంబర్‌లు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## యాసంగి వరి నాట్లపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన

*కామేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామ రైతు అనుమల్ల



వెంకటేశ్వరరావు వ్యవసాయ పొలంలో యాసంగి పంట వరి నాట్లు వేస్తున్న క్రమంలో నాటు వేసే క్షేత్రాన్ని ఏవో భూక్యా తారాదేవి గురువారం సందర్శించి రైతులతో భాస్వరం ఎరువును కరిగించు బ్యాక్టీరియా ద్రావణంలో వరి నారును ముంచి నాటు పెట్టే విధానం మీద డెమోనిస్ట్రేషన్ చేసి చూపించి రైతులతో నాటు వేయించారు. ఈ సందర్భంగా రైతులకు సాగుపై పలు సూచనలు, పాటించాల్సిన మెళకువలపై అవగాహన కల్పించారు.

**భాస్వరం ఎరువులు కరిగించు బ్యాక్టీరీయా ఎరువు వాడకం విధానాలు**

భూమిలో వేయుట 2 కిలోల జీవన ఎరువును 200కిలోల పశువుల ఎరువుతో కానీ వాన పాముల యువతకాన్ని కలిపి వారం రోజుల పాటు నీడలో ఉంచి పంట వేసుకునే సమయంలో లేదా ఆఖరిదుక్కిలో అంటే విత్తిన వెంటనే నీటి తడి సమానంగా చల్లుకోవాలి. నారును ముంచి వాడే పద్ధతి... నారుమడి పంటలలో ఈ పద్ధతి బాగా ఉపయోగపడుతుంది. ఒక కిలో జీవన ఎరువు పీఎస్బి (పీఎస్‌బి ) పొడిని 10లీటర్ల నీటిలో (1:10 నిష్పత్తి)లో బాగా కలిపి ద్రావణం తయారు చేసుకొని నారును ముఖ్యంగా వేరు భాగాలలో ద్రావణం మునిగేలా 15 నుంచి 30నిమిషాల పాటు ఉంచవలెను. ఈ విధంగా కూరగాయల పంటలలో అన్ని రకాల పంటలలో పద్ధతి బాగా ఉపయోగపడుతుంది.

- భాస్వరం ఎరువును కరిగించు బ్యాక్టీరియా వలన ఉపయోగాలు...

పీఎస్‌బి జీవన ఎరువులు భూమిలో వేయడం వలన రసాయన ఎరువైననా భాస్వరంకు అయ్యే ఖర్చును 20నుంచి 30శాతం వరకు తగించవచ్చునని, జీవన ఎరువులోని సూక్ష్మజీవులు వలన విత్తనం త్వరగా మొలకెత్తి ప్రక్క వేళ్ళు ఎక్కువగా వస్తాయని, పీఎస్‌బి జీవన ఎరువులు వాడడం వలన అధిక దిగులు పొందే అవకాశం ఉన్నదని, జీవన ఎరువులు వాడడం వలన రసాయన ఎరువులకు అయ్యే ఖర్చు తగ్గించవచ్చునన్నారు.

## నాణ్యమైన ఆహారాన్ని అందించి ప్రజల మన్ననలు పొందాలి



*కామేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:*
నాణ్యమైన ఆహారాన్ని అందించి ప్రజల మన్ననలను పొందాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. కామేపల్లి మండలం మర్రిగూడెం గ్రామ శివారులో మాజీ సర్పంచ్ భూక్యా మంగీలాల్ నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ దాబా రెస్టారెంట్‌ను గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లగూడెం సర్పంచ్ లకావత్ సునీత, ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, ఉప సర్పంచ్ పుచ్చకాయల సత్యనారాయణ, లింగాల సర్పంచ్ కిన్నెర నాగయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, షేక్ ఫత్తే మహ్మద్, మండల కాంగ్రెస్‌వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ సర్పంచ్‌లు సపావట్ శంకర్, మాన్సింగ్, నర్సింహారావు, వినోద్, చింటూ, యువజన కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు, మండల నాయకులు, కార్యకర్తలు, మేదర లక్ష్మయ్య, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయుధం




*కామేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:*
ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయుధమని తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో కె. విజయభాస్కర్‌రెడ్డి, ఎస్సై పి. ప్రవీణ్‌కుమార్‌అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కామేపల్లిలో గురువారం భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఓటు హక్కుపై అవగాహన కల్పించి చైతన్యపరిచారు. ఎన్నికల సమయంలో ఓటును పారదర్శకంగా వినియోగించుకుని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు, యువజనులు, ఆర్ఐ సక్రు నాయక్, పంచాయితీ కార్యదర్శి పి. అనిల్‌కుమార్, రెవిన్యూ కార్యాలయం సిబ్బంది కన్నమాల శ్రీను, మోసం రవి, సైదులు, స్థానికులు బండి వెంకటేశ్వర్లు, ప్రేమ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## హైదరాబాద్ బయలు దేరి వెళ్ళిన కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్‌లు



*నేలకొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:*
హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియం నందు జరుగనున్న కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్‌ల సమావేశంలో పాల్గొనేందుకు గురువారం నేలకొండపల్లి నుంచి వివిద గ్రామాలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్‌లు, పలువురు ప్రజాప్రతినిధులు ప్రత్యేక బస్సులో బయలుదేరి వెళ్ళారు. హైదరాబాద్ వెళ్ళే ఈ బస్సును నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, మైసా శంకర్, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, వజ్జ శ్రీనివాసరావు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, గుండా బ్రహ్మం, లక్కం ఏడుకొండలు, వెంకటేష్, జంగం లక్ష్మీనారాయణ, రాయపూడి శ్రీనివాసరావు, కొండబాల రాంబాబు, రేలా నర్సిరెడ్డి, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఓటర్‌ల దినోత్సవం వేడుకలు



*నేలకొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:*
జాతీయ ఓటర్‌ల దినోత్సవంను పురస్కరించుకుని గురువారం బోదులబండ ప్రభుత్వ పాఠశాలలో ఓటర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపివో శివ, బోదులబండ గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే, నేలకొండపల్లి గ్రామం నందు సెర్ఫ్ కార్యాలయం నందు ఓటర్‌ల



దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండలసెర్ఫ్ ఏపిఎం అశోకరాణి, ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎన్.దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, జాతీయ ఓటర్‌ల దినోత్సవంను పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆమోస్ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు వజ్రాయుధం

## - అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి
## - జాతీయ ఓటర్ల దినోత్సవంలో కలెక్టర్ ప్రియాంక ఆల

**కొత్తగూడెం, జనవరి 25 – ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు వజ్రాయుధమని అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు ఎలాంటిప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా వినియోగించుకోవాలని జిల్లా



కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కొత్తగూడెం పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీలో పాల్గొని బెలూన్లను ఎగురవేసి జెండాఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు బలమైన ఆయుధమని, దీనిని ఎన్నికల్లో పారదర్శకంగా వినియోగించుకొని సుపరిపాలన అందించే వారిని ఎన్నుకుంటారని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యం సాధించిన తర్వాత భారత ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేసుకొని ప్రతీ 5 సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. అనంతరం జరిగిన ముగ్గుల పోటీలను తిలకించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో శిరీష, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, డీటీ అహ్మద్ పాషా పాల్గొన్నారు.



## నేత్రానందపర్వంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం నేత్రానందపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూల వరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## ఘనంగా పర్ణశాల రామయ్య కళ్యాణం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మం డలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రం పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీస్వా మి వారి జన్మనక్షత్రం సందర్భంగా మాస కళ్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం విశేష ప్రసాదం భక్తులకు అందజేయడం జరిగింది. ఆలయ ముఖ్య అధ్యక్షుడు శేషం కిరణ్‌కుమార్ ఆచార్యులు, తాత్కాలిక పరిచారకులు భరత్‌కుమార్‌ఆచార్యులు, కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ ప్రసాద్, ఆలయ సిబ్బంది, రాము, శివ, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానానికి విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్‌లో గల శ్రీసాయిబాబా వారి మందిరంలో గురువారం ఉదయం బాబా వారికి అభిషేకం, అర్చనలు జరిగాయి. తాళ్ళూరి పూజిత పుట్టినరోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు పాకలపాటి శివబాబు, మాధురి దంపతులు రూ.25వేల విరాళాన్ని అన్నదానం నిమిత్తం ఆలయ కోశాధికారి కుంచాల రమేష్‌కు అందజేశారు. విరాళం సమర్పించిన దాతలను శాలువాతో సత్కరించి బాబా వారి మెమొంటోను అందించారు. అన్నదానంలో 1000 మంది భక్తులు బాబా వారి అన్నప్రసాదం స్వీకరించారు.

## ఓటు హక్కు వజ్రాయుధం

### జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో కలెక్టర్

**ఖమ్మం,జనవరి 25, ప్రభాతవార్త ః**

ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు వజ్రాయుధం అని, దీనిని ఎన్నికల సందర్భంగా పారధర్శకంగా వినియోగించుకొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారం పేర్కొన్నారు. స్దానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు. 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ సీఇసి అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు



వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఓటు ప్రాముఖ్యతను మరీంత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారు. ఏలాంటి ప్రలోబాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి, జిల్లా ఉపాది కల్పన అధికారి కె శ్రీరామ్, ఖమ్మం అర్బన్ తహాశీల్దార్ సీహెచ్ స్వామి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చేపల పెంపకంపై అవగాహన కల్పించండి

### మత్స్యశాఖ అధికారులను ఆదేశించిన ఐటిడిఏ పీవో

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ములుగు జిల్లాల మత్స్యశాఖ అధికారులతో గురువారం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఐఏఎస్ తన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గిరిజనులకు చేపల పెంపకంపై అవగాహన కల్పించాలని, ఏజెన్సీ ఏరియాలో ఉన్న చెరువులకు సంబంధించి ప్రతి ఏడాది చేపపిల్లల విడుదల, చేపల ఉత్పత్తికి సంబంధిత విషయాలపై చర్చించారు.



ఏజెన్సీలో ఏరియాల్లో ఉన్న అన్ని చెరువులకు సంబంధించి ట్రైబల్స్ సొసైటీలను ఏర్పాటు చేయాలని, పెసా గ్రామసభల ద్వారా చెరువులపై గిరిజనులకు హక్కులు కల్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఏపీవో (జనరల్) డేవిడ్‌రాజ్, ఏ.అశోక్, ఎఫ్‌డీవో, నాలుగు జిల్లాల జిల్లా మత్స్యశాఖ అధికారులు, స్టాటిస్టికల్ అధికారులు సురేష్, డీఎస్‌వోఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## గిరిజన పాఠశాలలకు సరఫరా చేసే ఆహార పదార్థాలపై పరిశీలన

### -పరిశీలన చేసిన డీడీ మణెమ్మ

**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజన సంక్షేమ పాఠశాలలు/హస్టల్ విద్యార్థులకు కావాల్సిన పప్పు దినుసులు, నూనె, పిండి, పల్లీలు, జిలకర్ర, సుగంధ ద్రవ్యములు, మొదలగు అలంకరణ వస్తువులకు సంబంధించిన అన్ని రకాల పదార్థాల శాంపిల్స్‌ను గురువారం భద్రాచలం



జీసీసీ డీఎం బోడా దావీడ్ ఆధ్వర్యంలో ఐటిడిఏ కార్యాలయంలో డీడీ మణెమ్మ పరిశీలించారు. నాణ్యమైన వాటిని నిర్ధారించి విద్యార్థులకు పాఠశాలలకు, హస్టల్‌లకు సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాచలం, మహబూబాబాద్‌ల ట్రైబల్ వెల్ఫేర్ డీడీలు, భద్రాచలం డీఎం జీసీసీ, ఏటీడీవోలు, జేసీసీ మేనేజర్, జీసీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల

**కొత్తగూడెం, జనవరి 25 – ప్రభాతవార్త:**

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు ప్రతి మైదానంలో జాతీయ పతాకావిష్కరణ ఉంటుందని, అనంతరం పోలీసులు గౌరవ వందనం, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగం, తదుపరి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడం, తర్వాత ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలన, అసెట్స్ పంపిణీ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది నిర్ణీత సమయంలోగా గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని అన్నారు.

## జిల్లా పూర్వ ఎస్పీకి బెస్టు పెర్ఫార్మెన్స్ అవార్డు

### - అభినందనలు తెలిపిన ప్రస్తుత ఎస్పీ రోహిత్‌రాజు



**కొత్తగూడెం క్రైం, జనవరి 25 – ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులను నిర్వర్తించినందుకు గాను గౌరవ రాష్ట్ర గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా జిల్లా పూర్వ ఎస్పీ డాక్టర్ వినీత్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును అందుకున్నారు. మావోయిస్టు ప్రభావిత జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా జరిగేలా భద్రత చర్యలు చేపట్టినందుకు గాను జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా బెస్టు పెర్ఫార్మెన్స్ అవార్డు అం దుకున్న ఎస్పీ వినీత్‌కు జిల్లా ఎస్పీ రోహిత్‌రాజుఅభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన సదస్సు

### -అవగాహన కల్పించిన ఆర్డీవో మంగీలాల్

**భద్రాచలం ప్రభాతవార్త:**



భద్రాచలం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో గురువారం ఆర్డీవో ఎం. మంగీలాల్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.మంగిలాల్ మాట్లాడుతూ ..ఎమ్మెల్సీ ఓటు నమోదు దరఖాస్తు కొరకు ఆఖరి తేదీ 6 ఫిబ్రవరి 2024 గాను అందరూ పట్టభద్రులు నమోదు చేసుకొని ఎమ్మెల్సీ ఎలక్షన్ నందు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. గతంలో ఓటు హక్కు ఉన్న వారు కూడా మరల తమ ఓటు హక్కు కొరకు ఫామ్ 18 నమూనాలో దరఖాస్తు చేసుకోగలరని, దీనికి ఓటర్ కార్డు, డగ్రీ ఉత్తీర్ణత సర్టిఫికెట్ జతచేయవలేనని, 1.11.2020 తేదీ లోపు డిగ్రీ ఉత్తీర్ణులు అయిన వారు అర్హులుగా పేర్కొన్నారు. దీనికి సంబంధించి ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులు నియమించబడ్డారని తెలిపారు. భద్రాచలం మండల ప్రత్యేక అధికారులుగా డివిజన్ పరిపాలన అధికారి భద్రాచలం, నాయిబ్ తహసిల్దార్(ఎలక్షన్) భద్రాచలంగా ఉన్నారని తెలిపారు. ఈ మీటింగ్‌లో చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలములకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి సమ్మయ్య, తహసిల్దార్ శ్రీనివాస్, డివిజన్ పరిపాలన అధికారి రాజారావు, నాయిబ్ తహసిల్దార్(ఎలక్షన్) మణీధర్, సిబ్బంది రమేష్, రామ్ నాయక్ పాల్గొన్నారు.